1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

బుధవారం | ఏప్రిల్ 24, 2024 | www.navatelangana.com

గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు

వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డీసీపీ రవిందర్ తో సంబదిత అధికారులతో సమన్వయాసమావేశం లో ఆమే మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూడల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.విద్యాసంస్థల సమీపంలో నిఘా ఉంచాలని అన్నారు.అనంతరం డీసీపీ రవిందర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి పండిచడం లేదని, జిల్లా సరిహద్దు నుండి రవాణాను అరికట్టుటకు పోలీస్ శాఖ అద్వర్యంలో తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు.యువత స్మగ్లింగ్, గంజాయి వ్యసన యువతను పసిగట్టినట్లు అయితే 8712661111 కు పిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకట రమణ.డీఈఓ వాసంతి, అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏసీపీ లు నందిరామ్ నాయక్,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





పెద్ది, కవితవి అవగాహన లేని మాటలు

డీబీఎం-40 కాలువకు కోపాకుల చెరువుకు సంబంధం లేదు

కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

డీబీఎం-40 అనేది కోపాకుల చెరువుకు సంబంధం లేదని కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్‌రెడ్డి అన్నారు.. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అధ్యక్షతన మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్‌యాదవ్‌లు మాట్లాడారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత డీబీఎం-40 కాలువకు కోపాకుల చెరువుపై మాట్లాడిన అవగహన లేని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 4నెలలు మాత్రమేనని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఏం అభివద్ధి చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంట ఉన్నారని అవాక్కులు,చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్‌యాదవ్, చేవ్వ వెంకన్న, జయేందర్‌రెడ్డి, హంస భద్రయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతిని విమర్శించే స్థాయి పెద్దికి లేదు

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే హక్కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి లేదని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సామవేశంలో జోరు వీరయ్య, కుండే కుమారస్వామి,తోట రాము, మెంతుల రమేష్,తిరుపతి రెడ్డి,ఎఢ్ల మురళి,లక్క రాజు,ఎల్ల గౌడ్,లక్క విజేందర్,గుగులోత్ నాని,కోరే కట్టయ్య,రవి,ఆరె మహేందర్,మసక కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఈ వేసవిలో ఇంటింటికి సరఫరా చేసే తాగునీటికి ఆటంకం లేకుండా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ ప్రత్యేక అధికారులకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ సూచించారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్య కుమార్‌తో కలిసి తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, ఏఈలతో సమీక్షా నిర్వహించారు. అనంతరం వెంకటాపురం, తోపనపల్లీ గ్రామాలలో తాగునీటి సరఫరాను, వాటర్ ట్యాంకర్లను, రికార్డులను పరిశీలించారు. ప్రతి గ్రామంలో యథావిధిగా నీటి సరఫరా కొనసాగించాలని, ఎక్కడ ఆటంకం, సమస్య తలెత్తిన వెంటనే పై స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా అధికారులు కషి చేయాలన్నారు. సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేపట్టి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.



మోసపూరిత రాజకీయాలు చేస్తున్న బీజేపీ

కావ్యను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ ప్రొపెసర్ గాదె దయాకర్

నవతెలంగాణ-గీసుగొండ

కులాల మధ్య చిచ్చు పెట్టేలా బీజేపీ మోసపూరిత రాజకీయాలు చేస్తోందని, అన్నివర్గాల ప్రజలు గమనించి ఆ పార్టీకి లోక్ సభ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ అన్నారు. వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో దుపాకి సంతోష్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ మాట్లాడారు. ఈ నెల 24న సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే బహిరంగ సభకు పరకాల నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మడిశెట్టి రాజయ్య, మహమ్మద్ జానీ, మసూద్, వల్లెం సుధాకర్, జన్ను రాజు, దాసారపుసారయ్య కొమ్ముల బిక్షపతి, బిర్రు బాబు రావు, దుపాకి సామ్యేల్, బిర్రు ప్రసాద్, శ్యామ్, కష్ణం రాజు, సింగారపు రాజేష్, మొట్ట శ్రీను, రవీందర్, అంకేశ్వరపు అనిల్, చారీ, పోలెబోయిన రాజు, భరత్, బైకాని శివ, దినేష్ పాల్గొన్నారు.

మహేష్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా పిఆర్‌ఓగా నియమితులైన 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన అడుప మహేష్‌ను మంగళవారం బాలాజీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సమాజంలో జరిగే హక్కుల ఉల్లంఘన, అవినీతి, లంచగొండితనం రూపుమాపేందుకు మహేష్ కషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ నాయకులు మచ్చర్ల స్టాలిన్, ఆఫీజ్, జావీద్, పురాణం రవి, పైసా మహేష్, ఈర్ల రాజేందర్ పాల్గొన్నారు.

అనుమతి లేని కట్టడాలపై 'టాస్క్‌ఫోర్స్' కొరడా !





అక్రమ నిర్మాణాల విషయంలో

మున్సిపల్ అధికారులపై ఆగ్రహం..

కూల్చేసేందుకు నోటీసులు జారీ..

అధికార పార్టీ చుట్టూ అక్రమార్కుల ప్రదక్షిణలు

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో అనుమతి లేని కట్టడాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా ఝులిస్తుంది.. ఇటీవల విచ్చలివిడిగా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆర్డీవో నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిటీ ఆదేశాలతో కమిషనర్ అనుమతి లేని కట్టడాలను కూల్చేయడానికి చివరిగా నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ యాక్టు-2019, టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం సరైన డాక్యూమెంట్‌లు లేనివి, నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రెండు ఫంక్షన్‌హాళ్లను కూల్చేసేందుకు అధికారులు సిద్ధపడుతున్నారు. నిన్నటి దాకా చోటామోటా గల్లీ లీడర్ల చేతివాటాల అండతో చేపట్టిన నిర్మాణాలను ఎలాగోలా కాపాడుకునేందుకు సదరు యజమానులు కొద్ది రోజులుగా అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు సమాచారం.

ఆ రెండు ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలపై ఆర్డీవో కన్నెర్ర..!

పట్టణంలోని మాధన్నపేట రోడ్డులో పెద్ద కాల్వ పక్కన సర్వే నెంబర్ 111 అసైండ్ భూమిలో నిర్మాణం చేసిన మినీ ఫంక్షన్ హాల్, మహబుబాబాద్ రోడ్డు హైవే పక్కనే అనుమతి లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేస్తుంటే నిలిపి వేయకుండా ఏం చేస్తున్నారని టాస్కఫోర్స్ కమిటీ చైర్‌పర్సన్ కృష్ణవేణి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం చేసినట్లు తెల్సింది.

ఇటీవల నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ కమిటీలో అక్రమ నిర్మాణాలు, లేఅవుట్‌లపై కమిటీ చర్చింది. నిర్మాణ ప్రారంభంలోనే నిలిపివేసిట్లయితే కూల్చేయాల్సిన పరిస్థితి వచ్చి ఉండేది కాదు కాదా అని కమిటీ అభిప్రాయపడింది. ఇకపై అనుమతి లేని కట్టడాలపై ఉపేక్షించేది లేదని, వెంటనే చివరిగా నోటీసులు జారీ చేసి కూల్చేయాలని నిర్ణయించారు. మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111అసైండ్ భూమిలో నిర్మాణం చేస్తున్న కట్టడాన్ని నిలిపివేయడానికి మున్సిపల్, రెవెన్యూ అధికారులు వెళ్లగా యజమాని దురుసుగా ప్రవర్తించి దూషించిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు సాగుతున్నా నిర్మాణం మాత్రం ఆగలేదు. మరో వైపు మహబుబాబాద్ రోడ్డులో నిర్మాణం చేసిన ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన డాక్యూమెంట్లు సరైనవి లేవని తెల్సింది. ఈ రెండు ఫంక్షన్ హాళ్ల నిర్మాణంపై దరఖాస్తులు చేసినా నిబంధనల ప్రకారం అనుమతి ఇవ్వడమే సాధ్యం కాదని టౌన్ ప్లానింగ్ అధికారి వీరస్వామి చెప్పారు. అసైండ్ భూమిలో నిర్మాణం చేయడం చట్ట విరుద్ధమని, మరో వైపు మహబుబాబాద్ రోడ్డులో ఫంక్షన్ హాల్ హైవేకు సెట్ బ్యాక్, పార్కింగ్, ఇతర మౌళిక సౌకర్యాలు లేకుండనే నిర్మాణం చేశారని దరఖాస్తులు చేసిన అనుమతి ఇవ్వడమే సాధ్యం కాదని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆదేశానుసారం నిర్ణీత గడువు తదుపరి కూల్చివేస్తామని స్పష్టం చేశారు.

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

తాత్కాలిక చైర్మన్‌గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్

ఈ నెల 25న నూతన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ

నవతెలంగాణ -నర్సంపేట

నర్సంపేట పీఏస్సీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డిపై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్చి 17న మోహన్ రెడ్డిపై సొసైటీ మెజారిటీ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అవిశ్వాస నోటీసు అందసిన తదుపరి మోహన్‌రెడ్డి హైకోర్టు ను ఆశ్రయించాడు. వివిధ కారణాలతో అవిశ్వాసం నిలిపివేయాలని కోరగా హైకోర్టు అవిశ్వాస తీర్మాన సమావేశానికి అనుమతి ఇస్తూ ప్రకటన తాత్కాలికంగా నిలుపుదల చేయాలని డీసీవోను ఆదేశించింది. ఆ తదుపరి పలు వాయిదాలలో కోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 19న కోర్టు మోహన్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టేసి అవిశ్వాసం సబబుగా పరిగణించాలని తీర్పు వెలువడించింది. ఈ మేరకు ఈ నెల 20నన డీసీవో సంజీవరెడ్డి వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్‌ను తాత్కాలిక చైర్మన్ గా ఉత్తర్వుల ద్వారా నియమాకం చేశారు. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి ఈ నెల 25న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డీసీవో సభ్యులకు నోటీసులు జారీ చేశారు. కాగా నూతన చైర్మన్‌ను ఎన్నుకొనేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. మహేశ్వరం గ్రామానికి చెందిన డైరెక్టర్ బొబ్బల రమణారెడ్డి నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు సూత్రపాయంగా తెలిపారు.



వరంగల్ పార్లమెంట్ స్థానానికి ఐదో రోజు 9 నామినేషన్లు

వరంగల్ : పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా వరంగల్ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించిన ఐదవ రోజు తొమ్మిది నామినేషన్లు దాఖాలు చేశారని రిటర్నింగ్ అధికారి ,జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య తెలిపారు. విదుతలై చిరుతలై కాచి పార్టీ గా మచ్చ దేవేందర్ రెండు సెట్లు,స్వతంత్ర అభ్యర్థీగా ఎల్లందుల శోభన్ బాబు రెండు సెట్లు,స్వతంత్ర అభ్యర్థిగా పోగుల అశోక్ ఒక్క సెట్ , పోతరాజు నరసింహరాజు,కుమ్మరి కనకయ్య,చిల్లుముళ్ళ సుజాత, కొంగర అనిల్ కుమార్ ఒక్కొక్క సెట్ ను నామినేషన్ లను రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య కు అందజేశారు.మొదటి రోజు నుండి ఈ రోజు వరకు మొత్తం 26 మంది అభ్యర్థులు 31 నామినేషన్లు దాఖాలు చేశారని రిటర్నింగ్ అధికారి ప్రావీన్య తెలిపారు.

బీజేపీ హటావో అంబేద్కర్ బచావో

- యూపీ సీఎం యోగిపై దేశద్రోహం కేసు పెట్టాలి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రాంమూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలందరూ బీజేపీ హటావో అంబేద్కర్ బచావో అనే నినాదంతో ముందుకెళ్లాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమ్మూర్తి పిలుపునిచ్చారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం ఖిలా వరంగల్ మండలం మార్కండేయ నగర్‌లో జిల్లా మహిళా అధ్యక్షురాలు జెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి మాట్లాడుతూ యూపీలో మళ్లీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ విగ్రహాలను, స్మారకాలను తొలగిస్తామని ఆ రాష్ట్ర సీఎం యోగి చెప్పడం దుర్మార్గమైన చర్య అని, ఆయనపై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీలోఉన్న అంబేద్కర్‌వాదులు ఇప్పటికైనా ఆ పార్టీని వీడి బయటకు రావాలన్నారు. బీజేపీ అంబేద్కర్ పేరు లేకుండా చేయాలని చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులందరూ ఇప్పటికైనా మేల్కొని అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సూచించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మత రాజకీయాలు చేస్తున్న బీజేపీ పార్టీని అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు ఉసిల్ల కుమార్, బన్న క్రిష్ణ, మన్నే కరుణాకర్, కారు శ్రీపాల్, పోతరాజు మౌనిక, నూనె విజయ పాల్గొన్నారు.



జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా రమ్యశ్రీ

సమావేశ అనంతరం మాల మహానాడు ఆఫ్ ఇండియా మహిళా విభాగం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాధ రమ్యశ్రీని నియమిస్తూ రాంమూర్తి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

వామ్మో కుక్కలు..

శునకాలతో ప్రజలకు తప్పని తిప్పలు

పిచ్చి కుక్కల దాడిలో 10మందికిపైగా గాయాలు

-శునకాల బారి నుండి రక్షించాలని ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-ఖానాపురం

వీధి కుక్క దాడి చేసిన ఘటనలో సుమారు పదిమందికి పైగా గాడిపడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని చిలకమ్మనగర్ గ్రామంలో పిచ్చికుక్క చొరబడి ఉదయాన్నే బయటికి వచ్చిన వారిని సుమారు 10మందికి పైగా గాయపరచినట్లు పేర్కొన్నారు. అశోక్ నగర్ గ్రామంలో వీధి కుక్కలు పిల్లలపై దాడి చేసిన ఘటన విధితమే. అశోక్ నగర్‌లో పిల్లలపై దాడి చేసిన మరుసటి రోజు అదే కుక్క చిలకమ్మ నగర్ గ్రామంలో చొరబడి గ్రామ ప్రజలపై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. వరుస కుక్కల దాడిలో భయభ్రాంతులకు గురైన గ్రామ ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారని, గ్రామాలలో వీధి కుక్కల దాడులు పునరామతం అవుతున్న సంబంధిత అధికారులు పట్టి పట్టనట్టు ఉండడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన వ్యక్తులు వైద్యం కోసం ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణపై చర్యలు చేపట్టి కుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.





వరికి ముందు పచ్చిరొట్ట సాగు చేయాలి

పంటల సాగుపై రైతులకు అవగాహన

జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్

నవతెలంగాణ-నెక్కొండ

వర్షాకాలం వరిపంటకు ముందుగ పచ్చి రొట్ట పైరును సాగు చేసుకోవాలని, పచ్చి రొట్ట పైరు సాగు చేయడం వల్ల భూమి భౌతిక, రసాయన, జీవ లక్షణాలు అభివద్ధి చెందుతాయని జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్ అన్నారు. మంగళవారం పంటల క్షేత్ర సందర్శనలో భాగంగా నెక్కొండ మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరి కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, పచ్చి రొట్టె ఎరువులు, నేల యాజమాన్యం గురించి పలు సూచనలు చేశారు. అలాగే నెక్కొండలోనే కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించి కొనుగోలు కొనుగోళ్లపై నిర్వాహకులతో, రైతులతో మాట్లాడారు. పచ్చిరొట్టుతో తక్కువ ఖర్చుతో నేలకు సేంద్రీయ పదార్థాన్ని ఎక్కువ మోతాదులో అందించే వీలు కలుగుతుందని, నేలకు నీటిని, పోషకాలను నిలుపుకునే శక్తి పెరుగుతుందన్నారు. గుల్లబారి, గాలి ప్రసారం పెరగడంతో పాటు మురుగు నీటి వ్యవస్థ మెరుగుపడుతుందని, పచ్చిరొట్ట పైర్ల సాగువలన పంటలకు చీడపీడల ఉధతి తగ్గుతుందన్నారు. పచ్చిరొట్ట పైర్లను నీళ్లలో కలియ దున్నడం వలన తర్వాత వేసే పంటలకు సిఫారసు చేసిన నత్రజని 20 శాతం వరకు తగ్గించి వాడుకోవచ్చని, పచ్చిరొట్ట పైర్ల సాగువలన చౌడు నెలలను కూడా పునరుద్ధరించుకొని ఆ నేలల ఉత్పాదకతను పెంచుకోవచ్చన్నారు. పత్తిని తీసేసిన వెంటనే ప్రత్తి మొళ్లను తగల బెట్టకుండా రోటోవెటర్ కాని కాటన్ శ్రేడర్ సహాయంతో నేలలో కలియ దున్నాలన్నారు. వరి కొయ్యకాళ్లను కూడా తగల బెట్టకుండా రోటోవెటర్ సహాయంతో నేలలో కలియదున్నాలని సూచించారు. దీంతో భూసారం పెరగడంతో పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు.కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి 50 మంది మంగళవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. జడ్పీ కో ఆప్టేడ్ మెంబర్ ఎండీ సర్వర్, మాజీ ఉప సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు రంగు జనార్దన్,మంగ్యా తండా బీఆర్ఎస్ యూత్ నాయకుడు ధరావత్ రాజేందర్, వార్డ్ సభ్యులు వాసు, వీర్య, సురేష్, వెంకన్న, రాములు, దేవిష , మొత్య తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామవత్ దీప్లా నాయక్ తదితరులు పార్టీలో చేరారు. వీరిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గీసుగొండ : మండలంలోని దస్రుతండ ఒక చెందిన టీఆర్ఎస్ నాయకులు పరకాల అధికార ప్రతినిధి చాడ కోమురారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గ్రామ అధ్యక్షుడు అంగోత్రి శ్రావణ్ కుమార్, టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అల్లావత్ వీరన్న, మాజీ వార్డు సభ్యుడు బాదావత్ మంగ్యా, ఉప సర్పంచ్ కేలోతు రవి,భూక్యా రవి ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమగాని సౌజన్య,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ,దస్రుతండ అధ్యక్షులు బాధావత్ రమేష్,మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్,యూత్ మండల అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్,ఎంపిటిసి గోపాల్,సమన్వయ కమిటీ సభ్యులు దూలం వెంకన్నపాల్గొన్నారు.

రడం భరత్ చేరిక పట్ల కాంగ్రెస్ నాయకుల అసంతృప్తి

అతని చేరిక చెల్లదని ఎర్రబెల్లి స్వర్ణకు వినతి

నవతెలంగాణ-గీసుకొండ

కాంగ్రెస్ పార్టీలో ఇటీవల రడం భరత్ కొండా మురళి-సురేఖ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలోని అబ్బాస్ ఫంక్షన్‌హాల్‌లో చేరిన విషయం విధితమే. అయితే అతను పార్టీలో చేరినప్పటి నుంచి కొంతమంది కాంగ్రెస్ నాయకులు అతన్ని కాంగ్రెస్‌లో చేర్పించుకోవద్దంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు రడం భరత్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తనను ఎవరూ సస్పెండ్ చేయలేదు : రడం భరత్ (మండల మాజీ అధ్యక్షుడు)

నేను అంటే గిట్టని వాళ్లు నాపై సామాజిక మాధ్యమాల్లో కహానీలు చెపుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రడం భరత్ మండిపడ్డారు. మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో రడం భరత్‌ను కాంగ్రెస్ పార్టీ గతంలో సస్పెండ్ చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది అవాస్తవమన్నారు. 2023 జనవరి 30న అప్పటి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌కి నా రాజీనామా పత్రం అందజేశానని తెలిపారు. గీసుగొండలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డానని అన్నారు. నా కష్టం చూసిన కొండా దంపతుల పిలుపు మేరకే మళ్లీ కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. నాపై దుష్ప్రచారాలు చేస్తే ఇక ఉపేక్షించే లేదని వారిని హెచ్చరించారు.

గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన వేముల ఎల్లగౌడ్ ఇటీవల ప్రమాదవషాత్తు తాటి చెట్టుపై నుంచి పడి కుడి కాలు విరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల్లగౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు బీసీ కార్పొరేషన్, అబ్కారి శాఖ నుండి ఎక్స్‌గ్రేషియా మంజూరు కావడం లేదన్నారు. గీత కార్మికుల పట్ల పాలకులు చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఎల్లగౌడ్‌కు తక్షణమే బీసీ కార్పొరేషన్ నుండి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.15వేల రూపాయలు వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో మోకుదెబ్బ స్టేట్ ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

మే 8వరకు ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా పరిధిలోని ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల(వీఐఎస్) పంపిణీని ఈ నెల 25 నుండి మే 8వ తేదీ వరకు పూర్తి చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి పొందిన హనుమకొండ రెవెన్యూ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పుల వివరాల జాబితాను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వాటి ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పు ప్రతి ఓటరు కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు బీఎల్వోల ద్వారా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను అందించే ప్రక్రియ పై ఆర్డీవోలు స్థానిక తహసీల్దార్ల ద్వారా శిక్షణ అందించాలన్నారు. అదేవిధంగా మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు తెలియజేయాలని కోరారు. వరంగల్ పశ్చిమ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ రామకష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్‌రావు, రావు అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, మణి, ఎండి నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

కడియంకు డబుల్ ఆర్‌ల టెన్షన్

సోషల్ మీడియాలో రాజయ్య దూకుడు

రోజు రోజుకు మారుతున్న సమీకరణాలు









నవతెలంగాణ- హన్మకొండ

తన రాజకీయ వారసురాలిగా కడియం కావ్యను వరంగల్ ఎంపీగా గెలిపించుకోవాలని పట్టుదలతో ఉన్న కడియం శ్రీహరి తన 40ఏళ్ల రాజకీయ జీవితాన్ని ఫణంగా పెట్టి కాంగ్రెస్‌లోకి వెళితే జిల్లాలో 12 నియోజక వర్గాలు ఉండగా పది నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, వారి అండతో సులభంగా తన కూతురును గెలిపించుకోవాలనుకున్న కడియం శ్రీహరికి రోజురోజుకు డబుల్ ఆర్‌ల సెగ తగులుతోంది. జిల్లాలో వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రధానంగా బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య (డబుల్ఆర్)లతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ చేస్తున్న విమర్శల దాటికి టెన్షన్ పట్టుకుంది.

తన కూతురు కావ్యను ఎలాగైనా గెలిపించుకోవాలనే లక్ష్యంతో ఉన్న కడియం శ్రీహరికి కేసీఆర్ నమ్మకంతో సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, బీఆర్ఎస్‌లో వరంగల్ జిల్లాలో బలమైన నాయకుడు ఆర్థికంగా బలంగా ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కాదని ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. అయితే హఠాత్తుగా మారిన పరిణామాల వల్ల కడియం శ్రీహరి పదేండ్ల బీఆర్ఎస్ బంధాన్ని కాదని కాంగ్రెస్‌లో చేరడంతో దుమారం మొదలైంది. కడియం పార్టీ మారడంతో జిల్లా లోని ప్రజలతో పాటు ప్రధానంగా సోషల్ మీడియాలో విమర్శల పాలవుతున్నారు. జిల్లాలో బీజేపీ బలం అంతగా పెద్దగా లేదని, తాను వీడిన బీఆర్ఎస్‌లో కూడా తనకన్నా ముందే తన ప్రత్యర్థి తాటి కొండ రాజయ్య, ఆరూరి రమేష్, పసునూరి దయాకర్ లాంటి వారు వేరే పార్టీలోకి వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీలో తన గెలుపు నల్లేరు మీద నడకే అనుకున్నాడు కడియం. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి చేస్తుందన్నట్లు తన చిరకాల ప్రత్యర్థి గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసి పార్టీని వీడిన రాజయ్య, బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మూడు ఎస్సీ నియోజకవర్గంలో కూడా మాదిగ సామాజిక వర్గానికి ఒక్క టికెట్ కూడా కేటాయించక పోవడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగలతో రోజు రోజుకు తనపై చేస్తున్న విమర్శల రూపంలో కడియంతో పాటు తన కూతురు కావ్య కూడా సమాధానం చెప్పలేక సతమాతమవుతున్నారు.

సోషల్ మీడియాలో రాజయ్య దూకుడు...

బీఆర్ఎస్ పార్టీని విడిచి తన కన్న ముందే వెళ్లిన రాజయ్య తిరిగి మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోకి వస్తాడని బహుశా కడియం ఊహించి ఉండడు. ఒకవేళ వచ్చిన అతనికి కెసిఆర్ వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తాడని, అలాగైతే తన విజయం ఇంకా సులభమవుతుందని అనుకున్న కడియం శ్రీహరికి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎవరూ ఊహించని విధంగా ట్విస్ట్ ఇచ్చారు. 2001 నుండి తనతో పాటు ఉన్న హన్మకొండ జడ్పీ చైర్మన్ ప్రధాన సామాజికవర్గానికి చెందిన సుధీర్ కుమార్‌కు టికెట్ కేటాయించి స్టేషన ఘన్పూర్ నియోజకవర్గ బాధ్యతలు రాజయ్యకు అప్పజెప్పడంతో కడియంకు చెక్ పెట్టాలని కెసిఆర్ కూడా వేగంగా పావులు కదుపుతున్నారు.

మాదిగ సామాజిక వర్గంతో గుబులు...

రాష్ట్రంలోని 17నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ మూడింటికి మూడు మాల సామాజిక వర్గానికి కేటాయించడంతో జిల్లాలోని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన 2లక్షల 40 వేలకు పైగా ఉన్న ఆ సామాజికవర్గం ఇప్పుడు కడియంకు మద్దతు ఇస్తారా లేదా అనే గుబులు పట్టుకుంది. ప్రధానంగా కడియం కావ్యకు టికెట్ కేటాయించిన నాటి నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ వరుస ప్రెస్‌మీట్‌లలో కాంగ్రెస్ నాయ కులను మాదిగ వాడల్లోకి రానివ్వ కూడదని ప్రధానంగా కడియం కావ్యను ఓడించాలని కడియం శ్రీహరిపై మండ పడుతున్నారు.

వేగంగా మారుతున్న సమీకరణాలు...

కడియం శ్రీహరి ఏ ముహూర్తాన కాంగ్రెస్లోకి వెళ్లాడో కానీ అప్పటి నుండి జిల్లాలో రోజు రోజుకు సమీకరణలు మారుతున్నాయి. పార్టీ నుంచి వెళ్లాడకున్న రాజయ్య తిరిగి పార్టీలోకి రావడం, సోషల్ మీడియాలో కడియంపై అతని కూతురుపై తీవ్రమైన పదజాలంతో దూకుడు పెంచడం, తన శిష్యుడు అనుకున్న రమేష్ కూడా తన కూతురు కులంపై విమర్శనాస్త్రాలు సంధించడం వీటికి తోడు మంద కష్ణ మాదిగ కూడా తన సామాజిక వర్గంపై ఎదురుదాడి చేయడంతో ఇప్పుడు కడియం చక్రబంధంలో ఇరుక్కుని ఎలా గట్టెక్కుతనోనని టెన్షన్ పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



పేదల భూముల్లో అక్రమంగా క్రషర్లు పెట్టి అక్రమార్జన చేస్తున్న ఆరూరి

ఆస్తులను కాపాడుకోవడానికి బీజేపీలో చేరిక

పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గుట్టల్లోని పేదల భూముల్లో అక్రమంగా క్రషర్లు పెట్టి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అక్రమార్జన చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎస్‌వీకె కే ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. వరంగల్, హనుమకొండ పట్టణాల చుట్టూ రియల్ ఎస్టేట్ చేస్తూ కోట్లకు పడగలెత్తినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పదేండ్లు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా పనిచేసిన ఆరూరి రమేష్ ప్రజల విశ్వాసం కోల్పోయి, రియల్ ఎస్టేటర్‌గా మారారని విమర్శించారు. క్వారీలలో చేపడుతున్న బోర్ బ్లాస్టింగ్ లతో బాంబుల మోతలతో ప్రజలు సతమతం అవుతున్నారని అన్నారు. వ్యాపారాలని ఇల్లీగల్ చేస్తూ అక్రమంగా వ్యాపారం నడపడానికి, ఆస్తులను కాపాడుకోవడానికి బీజేపీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.వ్యాపారాలను, ఆస్తులను కాపాడుకోవడానికి వచ్చే నాయకులను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి పని చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందేనని ఎద్దేవా చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అతివష్టితో 124 చెరువులు తెగిపోయి పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎలాంటి విపత్ సహాయం అందించలేదని మండిపడ్డారు. భూపాలపల్లి నియోజకవర్గం నుండి 3లక్షల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ కత్తి వెంకటస్వామి, అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్మల భాస్కర్, నిమ్మల రమేష్, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మార్కండేయ శాంతా రవి, బిక్షపతి, ప్రపంచరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.



దళితుల వ్యతిరేక పార్టీ బీజేపీ

మంద కష్ణ మాదిగ పునరాలోచన చేయాలి

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దళిత వ్యతిరేక పార్టీ బిజెపి అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంటి సునీల్ మాదిగ ఆరోపించారు. హన్మకొండలోని మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి గుడికి బడికి దూరం కావడానికి ప్రధాన కారణం మనువాదమేనని ఆయన అన్నారు. రాజ్యాంగం రద్దుచేసి మనువాదాన్ని అమలు చేయాలని చూసే బీజేపీకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ మద్దతు తెలపడం సరికాదన్నారు. గతంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడి భూమినే కబ్జా చేసిన ఆరూరి రమేష్‌కు నేడు మద్దతు తెలపడం శోచనీయమన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కడియం కావ్య గెలుపు కోసం తమవంతుగా కషి చేస్తామని అన్నారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎలుకటి జనార్ధన్ మాదిగ, కవ్వంపల్లి రవి మాదిగ, జిల్లా అధ్యక్షులుఎర్రోల్ల సురేష్ మాదిగ, నాయకులు మాట్ల రమేష్ మాదిగ,సప్పి పోచన్న మాదిగ,జన్ను నరేందర్ మాదిగ పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలని న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్, తాడిశెట్టి కార్తీక్ అన్నారు. మంగళవారం ఆ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఉతీర్ణత పొందిన విద్యార్థులకు కానవొకేషన్ సర్టిఫికెట్ అందించారు. పిల్లలలో ఉన్న ప్రతిభని వెలికితీయడం కోసం చేసే ప్రయత్నాలను వివరించారు. డిస్నీ లెర్నింగ్, ఎంబెడ్ గ్రూప్స్, హెరాల్డ్‌ఫైత్ ఇంటెర్నేషనల్స్, బచ్పాన్ లాంటి అప్లికేషన్స్, కరిక్యులమ్‌తో విద్యను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లో వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భిక్షపతి మాట్లాడారు. రబీ సీజన్లో వేసిన వరి, మొక్కజొన్న తదితర పంటలకు నీరు అందక పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. ఎండిన పంటలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం రక్షించడం కోసం రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మోడీ పాలనలో భస్మమవుతున్న భారత విద్యారంగం

పేదలను విద్యకు దూరం చేసే బీజేపీకి గుణపాఠం చెప్పాలి

మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి

కేయూలో విద్యార్థి సంఘాల సదస్సు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దేశంలో దళిత గిరిజన బడుగు బలహీన అట్టడుగు పేదలు చదువుతున్న విద్యాసంస్థల పట్ల మోడీ ప్రభుత్వం భాస్మసుర హస్తాన్ని ప్రయోగించడంతో భారతీయ విద్యా రంగం పూర్తిగా భస్మం అవుతున్నదని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో కామర్ సెమినార్ హాల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "నూతన జాతీయ విద్యా విధానం 2020-విద్యార్థులపై దాని ప్రభావం-పర్యవసనాలు"అనే అంశంపై"సదస్సు" కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయకరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశంలో పదేండ్లు మోడీ పాలన ఆదానీ, అంబానీ ,నీరవ్ మోడి, విజయ్ మాల్యా లాంటి పెట్టుబడిదారులకు సేవ చేస్తూ తరించడమే సరిపోయిందని, దేశ ప్రజలకు, విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయాన్ని గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతి సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు కారుచౌకగా అమ్మడం, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పెట్టుబడిదారి వర్గాలు ఇచ్చే డబ్బుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను కొనడం, అప్రజాస్వామికంగా స్థానిక ప్రభుత్వాలను కూల్చడం మాత్రమే చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు.మోదీ అచ్చేదిన్, భారత్ వికాస్, సబ్ కా సాత్ కేవలం మాటల గారడీలకే పరిమితం అయ్యిందన్నారు. దేశంలో 11 లక్షల బడులు ఉంటే పి.ఎం.సి. పథకం ద్వారా సంవత్సరానికి 14 వేల బడులను మాత్రమే అభివద్ధి చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలోని విద్యావేత్తలు, మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా, కనీసం వారితో పూర్తిస్థాయిలో చర్చించకుండానే నూతన జాతీయ విద్యా విధానం- 2020ని తీసుకురావడంలో దాగి ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పాఠ్యపుస్తకాల్లో లౌకిక ,ప్రజాస్వామ్య, సోషలిస్ట్ భావాలను తీసివేసి, అశాస్త్రీయ, మూఢత్వ భావాలను ప్రవేశపెట్టి విద్యార్థుల మెదళ్లను విషతుల్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం లేని భారతదేశ నిర్మాణానికి పౌరులంతా ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజాషా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి విద్య రంగ అభివద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించేదని, కానీ గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేవలం 2.5శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నదని, దీన్ని బట్టే ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదని అన్నారు. దేశంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు నిధులు లేక టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోచుకోక, నాణ్యమైన పరిశోధనలు, ప్రమాణాలు లేక కూనరిల్లుతున్నాయని అన్నారు. భారతదేశాన్ని తిరోగమనంలోకి తీసుకువెళ్లే నూతన జాతీయ విద్యా విధానం- 2020 ని తక్షణమే రద్దు చేయాలని, విద్యార్థుల్లో సామాజిక స్పృహ, బాధ్యతను పెంపొందించే పాఠ్యాంశాలు రూపొందించాలని, విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన సమానమైన విద్యా విధానాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, డాక్టర్ పి. జగదీశ్వర్, తెలంగాణ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ పథ్వి, పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, సోషల్ ఆక్టివిస్ట్ ఖలేదా ఫర్వీన్, ప్రముఖ రచయిత సైబాబా పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహరావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ కేయూ అధ్యక్షులు శివ, విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, మహేష్, పథ్వి, గణేష్, అశోక్,అనూష, సంస్కృతి, లక్ష్మి, శ్వేత, కావేరి పాల్గొన్నారు.

25న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు



నవతెలంగాణ- హనుమకొండ

ఈ నెల 25న రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ హరిత కాకతీయ హోటల్ కన్వెన్షన్ హాల్లో ఫాసిస్ట్ పాలన దేశంలో రాబోవు పరిణామాలు అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేశామని జిల్లా ప్రజలకు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ వరంగల్ విజ్ఞప్తి చేసింది. మంగళవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని లౌకిక భాగాన్ని నిలబెట్టుకోవాలని పాసిజాన్ని ఓడిద్దామనే లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటుచేసామని ప్రధాన వక్తలు గా డాక్టర్ ఎం.ఎఫ గోపినాథ్, భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు, కిరణ్ కుమార్ పుప్పాల, అడ్వకేట్, పి ప్రసాద్ గిప్ప జాతీయ నాయకులు, సి ఎస్ ఆర్ ప్రసాద్ రిటైర్డ్ లెక్చరర్, కన్నె గంటి రవి రైతు స్వరాజ్య వేదిక , ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ , తదితరులు హాజరవుతారని ఈ కార్య క్రమానికి విద్యార్థులు, యువకులు మేధావులు రచయితలు కళాకారులు ప్రజాస్వామ్యవాదులు సామాజిక ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సాయిని నరేందర్, ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్, నున్న అప్పారావు , న్యూ డెమోక్రసీ, బి రమాదేవి పాల్గొన్నారు.



నేటినుండి పాఠశాలలకు వేసవి సెలవులు

ప్రగతి నమోదు పత్రాలను అందజేసిన ఉపాధ్యాయులు

వేసవి సెలవుల్లో జ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలి

జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం జి రాజన్న

నవతెలంగాణ-వేలేరు

పాఠశాలలకు నేటినుండి వేసవి సెలవులు ప్రభుత్వం ప్రకటించటంతో మండలంలోని పాటశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పేరెంట్స్-టీచర్స్ సమావేశం ఏర్పరచి ప్రగతి నమోదు పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిహెచెస్ కాంప్లేక్స్ హెచ్ ఎం జి రాజన్న మాట్లాడుతూ తల్లితండ్రులకు తెలువకుండా విద్యార్థులు ఎక్కడికి వెళ్లకూడదని సూచించారు. అనుకోని ప్రమాదాలకు గురై ప్రాణం మీదకి తెచ్చుకోకూడదన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు వారితల్లితండ్రులు సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



పబ్లిక్ గార్డెన్ గేట్ ఓపెన్

నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండలోని పోలీసు కమిషనరేట్ ఎదురుగా వారం రోజుల నుంచి మూతపడిన పబ్లిక్ గార్డెన్ గేటు మంగళవారం తెరుచుకుంది. వారం రోజుల నుండి ఈ గేటును అధికారులు బంద్ చేశారు. దీంతో ఇబ్బందులు ఎదురుకొన్న వాకర్లు, శివాలయం వచ్చే భక్తులు వాకర్స్ ఇంటర్నేషనల్ 303 చీఫ్ కోఆర్డినేటర్ తడక కుమారస్వామిగౌడ్ దష్టికి తీసుకెళ్లారు. దీంతో తడక కుమారస్వామిగౌడ్ చొరవ తీసుకొని అధికారులతో చర్చలు జరిపి గేట్ తెరిపించారు. ఈ సందర్భంగా తడక కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ గేటు ఉదయం 4 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. వాకర్లు, భక్తులు ఈ గేటుకు ఎదురుగా వాహనాలను నిలపకుండా, పక్కకు పార్క్ చేసుకోవాలన్నారు. గేటును ఓపెన్ చేయించిన తడక కుమారస్వామిగౌడ్‌కు పలువురు వాకర్లు, భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

గుర్తు తెలియని శవం లభ్యం

నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ పెద్దమ్మగడ్డ అజారా హాస్పిటల్ దగ్గర కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్ద గుర్తుతెలియని ఆడ శవం లభ్యమైనట్టు హన్మకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. ఆమె వయస్సు సుమారు 40 నుంచి 45వయసు ఉంటుందని, మతురాలి శరీరం పైన బ్లూ కలర్ చీరే, పింక్ కలర్ జాకెట్ ధరించి ఉన్నదని ఐదున్నర అడుగులు ఉంటుందని వివరాలు తెలిపారు. మృతదేహం కోసం ఇన్స్పెక్టర్ హన్మకొండ 8712685113, పోలీస్ స్టేషన్ హన్మకొండ :8712685002 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై నరేష్

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అండర్ బ్రిడ్జి నందు స్థానిక లక్ష్మీ సంధ్య వైన్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై దూదిమెట్ల నరేష్ మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో లక్ష్మి, సంధ్య వైన్స్ యాజమాన్యం గర్వాంధుల అశోక్ గౌడ్, ఎరోళ్ల శ్రీనివాస్ గౌడ్, గర్వాందుల అనిల్ గౌడ్, బాల్నే నరేష్ గౌడ్, వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, సాయి నవీన్, సంతోష్, ద్యావర యాకయ్య, మర్యాల వెంకట్ రెడ్డి, సాయి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మరాఠి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని బచ్చన్నపేట3వ, బసనాగారం అక్కుర్ గోపాల్‌నగర్ అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలకు సూపర్వైజర్ మనోహర పలు సూచనలు చేశారు. ఈ వయసులో పిల్లలకు సంపూర్ణ అభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని, ఆట, పాట, సృజనాత్మకత సంసిద్ధత మంచి అలవాట్లు అంగన్వాడి సెంటర్లలోనే నేర్పడం జరుగుతుందన్నారు. వారి అభివృద్ధిని స్టార్స్ రూపంలో ఏప్రిల్ నెలలోనే అసైన్మెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గణపురం కవిత, పస్తం లక్ష్మి, చెన్నూరి భాగ్య,ఆయాలు రాజేశ్వరి, అంబవ యాదలక్ష్మిలు పాల్గొన్నారు.



కాంటా కాగానే ధాన్యం మిల్లులకు తరలింపు

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

నవతెలంగాణ-రఘునాథపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని, కాంటా కాగానే ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వారావుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని, ఏలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో డీఆర్డీఓ మొగులప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీ

- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా డిమాండ్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్వేషాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారసభలలో మోడీ అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడుతున్నారని, హిందూ, ముస్లింల మధ్య మతపరమైన చిచ్చుపెట్టే ప్రసంగాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. మోడీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్‌కు సిపిఐ (యంయల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో లేఖ రాసిందని తెలిపారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి చెబుతుందని, లౌకిక రాజ్యాన్ని మత రాజ్యంగా మార్చే కుట్ర చేస్తుందని రమేష్ రాజా తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించని బిజెపికి ఓట్లు అడిగే నైతికత లేదని, మతోన్మాద పాలకులను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా బిజెపిని నిలువరించేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని, పోటీచేయని స్థానాల్లో ఇండియా కూటమిని బలపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇంచార్జ్ అనంతోజు రజిత, సీనియర్ జిల్లా నాయకుడు జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతకు సన్మానం



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ఆలయంలో ఏర్పాటు చేసిన రాతి ధ్వజస్తంభ దాత కటార్ కిషన్ బాబు దంపతులను మంగళవారం గ్రామ పెద్దలు పుర ప్రముఖులు శాలువాలతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ధాత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లమా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఒరిస్సా రాష్ట్రంలోని బర్గలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో (3) సంవత్సరాల డిప్లమా కోర్సులో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణకు సంబంధించిన పదో తరగతి విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని ఆమె పేర్కొన్నారు.

పోగోట్టుకున్న బ్యాగు అప్పగింత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఓ వృద్ధురాలు పోగొట్టుకున్న బ్యాగును పోలీసులు తక్కువ వ్యవధిలో ఛేదించి బాధితురాలికి అందించిన ఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే పాలకుర్తికి చెందిన రామక రాజేశ్వరి పాలకుర్తిలో సోమవారం ఆటోఎక్కి స్టేషన్ ఘనపూర్‌లో దిగి తన యొక్క బ్యాగు మరచిపోగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్క రాజు ఆధ్వర్యంలో ఎస్సై వినయ్, క్రైమ్ సిబ్బంది రవి ప్రసాద్, మారుతి, కుమారస్వామి వృద్ధురాలు ప్రయాణించిన ఆటోను గుర్తుంచి బ్యాగులోని 3తులాల బంగారం, రూ. 50 వేల నగదును రామక రాజేశ్వరికి అప్పగించారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన క్రైం సిబ్బంది రవి ప్రసాద్, మారుతి, కుమారస్వామిలను సీఐ అభినందించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కుందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బైరుయాకన్న మేనత్త నరసమ్మ మంగళవారం మృతి చెందారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్ ఆమె మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఉడుగుల భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు అగరాజు, అంతగాళ్ల రామచందర్, సోమన్న, సజ్జల యాదగిరి, మంద పరశురాములు, వెంకటేష్, కొత్తపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చింతకుంట్ల నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



నియోజక వర్గ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు నియోజక వర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపిటిసి గన్ను నర్సింహులు, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు బూర్ల శంకర్, లింగాజీ, వెంకటేశ్వర రెడ్డి, పోగుల సారంగపాణి, కొలిపాక సతీష్, రంజిత్ రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, మంచాల ఎల్లయ్య, కొలిపాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి - జహంగీర్‌ని గెలిపించాలి

- సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్

నవతెలంగాణ-జనగామ





పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించి సీపీఐ(ఎం),భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ అన్నారు. సోమవారం జనగామ మండలం అడవికేశపురం గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటాప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక వాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చిందని తెలిపారు.కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగానికి నాలుగు మూల స్తంభాలుగా భావించే లౌకికవాద ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం వ్యవస్థలను ఒక పద్ధతి ప్రకారం ధ్వంసం చేసే విధానాలను బిజెపి అవలంభిస్తుందని అన్నారు. బిజెపి మతోన్మాద కుట్రపూరిత విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని, పార్లమెంట్‌లో తనకున్న మెజారిటీని దుర్వినియోగం చేస్తూ, నిరంకుశవాద, మతోన్మాద మోడీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల హక్కులను నాశనం చేసేందుకు ఫాసిస్ట్ పద్ధతులను ఉపయోగిస్తుందన్నారు. ప్రజలను మతపరంగా విభజించేందుకు విషపూరితమైన తనమతోన్మాద సిద్ధాంతాలను ప్రయోగిస్తోందని విమర్శించారు. ఆ ప్రయత్నాలకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడేలా ఈ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని,ఈఎన్నికలను ఉపయోగించుకొని బీజేపీని, దాని మిత్రపక్షాల ను ఓడించడమే ప్రతి దేశభక్తుని కర్తవ్యంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం,సీపీఎం సీనియర్ నాయకులు లక్ష్మయ్య, రాజు,శివ, పోచయ్య, మల్లయ్య, రామయ్య సభ్యులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ధాన్యం కొనుగోలు ప్రారంభం

- తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతు సంఘం పోరాట ఫలితంగానే జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు ప్రారంభం అయ్యాయని ఆ సంఘం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య అన్నారు. గత 15 రోజుల తర్వాత మార్కెట్ యార్డులో మంగళవారం ప్రారంభమైన ధాన్యం కొనుగోలును తెలంగాణ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంగ వీరయ్య మాట్లాడుతూ జనగామ జిల్లాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా ఉండి ఈ-నామ్ అమలవుతున్నటువంటి మార్కెట్ లో 15 రోజుల నుండి గేటుకు తాళం వేసి రైతుల ధాన్యాన్ని మార్కెట్లో అనుమతించక పోవడానికి నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చేసిన పోరాట ఫలితంగానే మార్కెట్లో రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మార్కెట్లో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. దీని ఫలితంగా 15 రోజులు మార్కెట్ యార్డ్ గేటుకు తాళాలు వేశారని అన్నారు. దీనివల్ల రైతులతోపాటు మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న వందలాది మంది హమాలీలు తడువాయి చాటవాలాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. రైతులు, కార్మికులు ఉద్యమిస్తే తప్ప అధికారులు గేటుకు తాళం తీసి దాన్యం కొనుగోలు ప్రారంభించలేకపోయారని అన్నారు. మార్కెట్లో అత్యవసరాలకు అమ్ముకునే రైతుల ధాన్యానికి వ్యాపారస్తులు,కార్మిక సంఘం నాయకులు, రైతుసంఘం నాయకులు కూర్చొని నిర్ణయించుకున్న దాని ప్రకారం వ్యాపారస్తులు కనీసం రూ.1800 క్వింటాలుకు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. అలాగే మార్కెట్ వెలుపల ఉన్న చిల్లర కంటాలను వెంటనే మూసి వేయించాలని మార్కెట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మీట్యా నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి అధికార యంత్రాంగం కృషి చేయాలని, సంక్షేమ ఫలాలను అందించి బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మత్స్యశాఖ ప్రగతిని సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 732 చెరువులు, కుంటలు 173 మత్స్యశాఖ సహకార సంఘాలకు14 లక్షలకు లీజుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మత్స్యకారులకు వర్తింపజేసే ప్రమాద బీమా క్రింద 21 మందికి 5లక్షల బీమా చొప్పున మొత్తంగా ఒక కోటి ఐదు లక్షలు అందచేయడం జరిగిందన్నారు. చెరువులు, కుంటలకు లీజు ద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలో నిర్ణీత వ్యవధిలో జమ చేయాలన్నారు. అదేవిధంగా మత్స్యకారుల కుటుంబాల భద్రతకు ప్రభుత్వం కల్పించిన బీమా సౌకర్యంపై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలకు అందజేసే ఐదు లక్షల ప్రమాద బీమా నిర్ణీత వ్యవధిలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్, ఫీల్డ్ మెన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో పెద్దమ్మ తల్లి యాగశాల ప్రవేశం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజుల ఇలదైవం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురోహితులు బొర్రా హరికిషన్ శర్మ, పాండురంగ శాస్త్రి, విజయ సుబ్రమణ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, మూలమంత్ర హవనం,చతుర్వేద పారాయణ, వస్త్రాది, దాన్యాధి, శవాదివాసం, మంగళహారతి,తీర్థ ప్రసాదవితరణ నిర్వహించారు.బుధవారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ, మహాఅన్నదానం ఉంటుందని పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడుగు ఐలయ్య, మునిగెల రమేష్, అన్నెపు రాజు, చైర్మన్ పిట్టల శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అన్నెపు రమేష్, లింగనబోయిన వీరస్వామి, కార్యదర్శి పిట్టల నరేందర్, డైరెక్టర్లు తొడెంగల ఐలయ్య, వీరమల్లు, ఎల్లయ్య, మల్లయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెందరాదని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలకుర్తి, దేవరుప్పుల మండలాలలోని గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం పాలకుర్తి మండలంలోని విస్నూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఐకేపీ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే టార్పాలిన్లు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్‌లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించుకొని, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి దేవరుప్పుల మండలంలోని సీతారామపురం, కడవెండి, కొత్తవాడ,దర్మాపురం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారిని రోజా రాణి, వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మడికొండలో జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కార్యోన్ముఖులై అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

మద్యం సేవించే వాహనం నడిపితే జైలు శిక్ష

నవతెలంగాణ-లింగాలగణపురం

మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తిని కోర్టు కానిస్టేబుల్ నరేష్ కోర్టులో మంగళవారం ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటరామ్ నర్సయ్యకు 2రోజు జైలు శిక్ష , 2000 రూపాయల జరిమానా విధించారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాలు ఆదునూరి మహేష్ మద్యం సేవించి కారు నడుపుతుండగా లింగాలఘనపూర్ ఎస్సై చింత రాజు కుందారం క్రాస్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో మద్యం తాగినట్లు తేలగా కోర్టులో హాజరు పరిచామన్నారు.

బీజేపీ ఏం చేసిందని ఓటెయ్యాలే..?

- రేవంత్ సభను జయప్రదం చేయాలి - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేంద్రంలో మోడీ ప్రభుత్వం గడచిన పదేండ్లలో తెలంగాణకు విభజన చట్టంలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా, మొదటి నుంచి సవతి తల్లి ప్రేమను చూపెడుతూ, స్వరాష్ట్ర ఏర్పాటును అవమానపరిచే విధంగా ప్రధాని మోడీ మాట్లాడి, తెలంగాణకు ఏమిచ్చారని,ఏమి తెచ్చారని ఓట్లు అడుగుతున్నారనిని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా వంటిలో ఒక్కటికి కూడా మోడీ అనుకూలంగా వ్యవహరించ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సమగ్రాభివృద్ధికి ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదని, ఓబీసీలకు కనీసం మంత్రిత్వ శాఖలేదని, కులగణన చేయలేని బిజెపికి ఎందుకు ఓటెయ్యాలో ఆలోచించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, పదేండ్లు గడుస్తున్నా కనీసం 20 లక్షల ఉద్యోగాలను ఇచ్చారా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దొడ్డిదారిన రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నదని, మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని రాజ్యాంగం మారుస్తామని అంటున్నారని ధ్వజమెత్తారు. పార్టీ మారిన సందర్భంగా అనేకమంది అనేక రకాల విమర్శలు చేస్తున్నారని, దేశంలో పార్టీ మారిన తొలి వ్యక్తి నేను కాదని, పార్టీ మారిన చివరి వ్యక్తిని కూడా తాను కానని, అనేకమంది పార్టీలు మారుతున్నారని, సాయంకాలం వరకు ఒక పేరుతో ఉన్న ప్రభుత్వం, బోర్డు తిప్పేసి మరో పేరుతో సాగుతున్నాయని అన్నారు. ఎవరి అవకాశాలు తాను లాక్కోలేదని అవకాశాలు అందరికీ వచ్చాయని, డాక్టర్ రాజయ్య రమేష్, పసునూరి దయాకర్ వారందరికీ అవకాశాలు వచ్చాయని, జాగ్రత్తగా కాపాడుకున్నారెవరైతే, దుర్వినియోగం చేసుకొని మళ్లీ రాకపోతే కారణం కడియం శ్రీహరి అని చెప్తే తాను బాధ్యున్ని కాదన్నారు. ప్రజాభిమానం ఉంటే, రాజకీయ పార్టీలో గుర్తింపు ఉంటే, తప్పకుండా సముచిత స్థానం ఆ పార్టీలు అందిస్తాయన్నారు. విచిత్రమేమిటంటే పార్టీలో చేరుదామని పోతే, నువ్వు రావద్దని తిరస్కరించిన పరిస్థితులను గమనించామని బీఆర్ఎస్‌లో చేరుదామని పోతే ఆంక్షలు విధించిన కూడా ఎదుర్కొంటున్న అవమానాలు కాదా మర్చిపోయి ఎవరికి వచ్చినంత వారు మాట్లాడుతున్నారని ఒకరు తొడగొడుతూ, మరొకరు మీసం తిప్పుతూ, ఇంకొకరు డాన్స్ వేస్తు, ఒకాయన పాతాళానికి తొక్కుతానని ఇలాంటి అహంకారపు మాటలే ఈ స్థితికి తీసుకొచ్చాయన్న సంగతి మర్చిపోవద్దని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా కడియం కావ్యకు మద్దతుగా మడికొండలో 3గంటలకు జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్యేలు, పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు ఇతర ప్రముఖులందరూ హాజరుకానున్నారని, దాదాపు లక్ష మంది, నియోజకవర్గానికి 15 వేల మంది తగ్గకుండా సభ జరగనుందని,జయప్రదం చేయాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘనపూర్ ఉన్నత శ్రేణి దవాఖానను బుధవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులతో విడివిడిగా మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు రోగులకు సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయోమెట్రిక్ విధానం అందుబాటులోకి తేవాలన్నారు. ఎక్కడా అలసత్వం వహించకుండా శ్రద్ధగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సుగుణాకర్, సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్య, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ లింగమూర్తి, వైద్యులు శ్రీనివాస్, శంకర్, రజిని, ప్రదీప్, సంగీత, శోభ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడుపులో గడ్డ(కంతి)... ఇంటినిండా పేదరికం...

దాతల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని షేక్ ఫాజిల్ అనే వ్యక్తి వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ ఇతనికి ముగ్గురు ఆడ పిల్లలు. ఇతని భార్య మృతి చెంది ఎనిమిది నెలలు అవుతుంది. పెద్ద బిడ్డకు సంవత్సరం క్రితం కడుపులో గడ్డ(కంతి)రావడం వల్ల సర్జరీ అయింది. ఖర్చు రెండులక్షల యాభై వేలు అయింది. ఆరున్నర కిలోల గడ్డ(కంతి)కడుపులో నుండి తీసివేశారు. మళ్లీ కొన్ని రోజుల తర్వాత అదే సమస్య. మళ్ళీ కడుపులో గడ్డ(కంతి)పెరగడం మొదలైంది. ఇప్పుడు పాప సర్జరీ కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇప్పుడు పాపకు సర్జరీ చేయించే ఆర్థిక స్తోమత లేదు.ఈ పాప ప్రాణాలు కాపాడడానికి దాతలు ఎవరైనా కరుణించి సహాయం అందించాలని వేడుకుంటున్నారు.

పాఠశాలలో పాలీటెక్నిక్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి, ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి సేవ కార్యక్రమాల అవగాహన కార్యక్రమం పాఠశాల ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి, ఫౌండేషన్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్ సూచన, దాత సురేష్ బిజ్జం బెంగళూరు సహకారం మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ పాఠశాల లైబ్రరీ, ఎన్ఎమ్ఎమ్ఎస్. స్కాలర్షిప్, పాలిటెక్నిక్, కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్, ఐఐటి జెఇఇ ఫౌండేషన్, ఎన్నో సేవ కార్యక్రమాలకు కావాల్సిన సహకారం ఫౌండేషన్ అందిస్తుందని నర్సయ్య తెలిపారు. ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 సంప్రదించాలని రజిత ఫీజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎమ్ఓ నర్సింహారావు, ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంగచారి, సోమనినాయక్, కొండయ్య, సధానందం, సోమ మల్లయ్య, ఏపిపిసి చైర్పర్సన్ కొనుకటి రాణి, పిఇటి రజిత, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

చెరువు విస్తీర్ణం పరిశీలన

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో కబ్జాకి గురవుతున్న కుమ్మరికుంట్ల పెద్దచెరువు, మట్టి పోసి చెరువును ఆక్రమిస్తున్న రైతులు శీర్షికతో '**నవతెలంగాణ**'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ బి.వినయ్, ఏఈ మౌనిక, కుమ్మరికుంట్ల పెద్దచెరువు ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. రెవెన్యూ దస్రాల ప్రకారం చెరువు విస్తీర్ణం ఎంత ఉందనే విషయాన్ని తెలుసుకున్నారు. త్వరలో సర్వే కొలతలు వేయించనున్నట్లు డిఈ బి.వినయ్ తెలిపారు. అనంతరం చెరువులో మట్టిని తోడి కట్ట పోసిన ప్రాంతాన్ని పరిశీలించారు. మట్టితో కట్టలు పూసిన వాటిని తొలగించినట్లు ఆయన తెలిపారు.ఆయన వెంట ఏఈ మౌలిక, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్, మత్స్య శాఖ ఉపాధ్యక్షులు బత్తిని మల్లయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు చిల్ల వీరేష్, అశోక్, సత్తయ్య, బత్తిని వీరేష్, ఏడెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీఎం మంగమ్మ



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏపీఎం మంగమ్మ తెలిపారు. మంగళవారం అబ్బాయిపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పనులను ఆమె తనిఖీ చేశారు. పని జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీల పని వివరాల వివరాలను సేకరించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పనిచేసిన వారికి మాస్టర్‌తో పాటు పేమెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఉపాధి కూలీలు కత్తుల మహేష్, జిన్న సోమయ్య, నందిపాటి బుచ్చమ్మ, జిన్నకేతమ్మ, తీగల పూలమ్మ, నందిపాటి ఉప్పలమ్మ, జిన్న మాధవి, చింత వెంకటమ్మ, అలవాల చంద్రయ్య, మంగమ్మ ఆదిలక్ష్మి, బాష్పంగు వెంకన్న, సంధ్య, అలవాల కృష్ణ, అలవాల సీతారాములు, బోయిని సుమలత పాల్గొన్నారు.

మా కుమారుని ఆదుకోండి...



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని తార సింగ్ తండా గ్రామంలోని ఓ పేద కుటుంబానికి అనుకోని ఆపద వచ్చింది. బానోత్ మంగీలాల్ కుమారుడు బాబు(19)కు అత్యవసరంగా గుండెకు సంబంధించి చికిత్స చేయాల్సి ఉంటుందని, దానికి దాదాపు 5 నుంచి 8 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అసలే రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నా మేము ఇంత ఖర్చు ఎలా భరించగలం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయగలరని వేడుకుంటున్నారు. 6281754130 నెంబర్‌కు గులాల్, ఫోన్ పే ద్వారా దాతలు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని లైన్ తండా గ్రామపంచాయతీలో దుర్గామాత ఉత్సవాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు చిట్టి వెంకన్న, నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, బోల్లికొండ మధు, సురేష్ మాన్సింగ్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత వేడుకలు...

పెద్దవంగర : మండలంలోని పడమటి తండాలో దుర్గామాత వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. తండావాసులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమాత ఆశీస్సులతో మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, బానోత్ విజయ, నాయకులు సోమన్న, నగేష్, బానోత్ వెంకన్న, ఎర్ర వెంకన్న, సీతారాం నాయక్, వేణు, సుధీర్, రాజేందర్ నాయక్, పటేల్ నాయక్, హరీష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఓటర్లకు స్విప్పు ఓటర్ అవగాహన కార్యక్రమం కొల్లాపురం, గూడూరు గ్రామపంచాయతీలో మంగళవారం వేరువేరుగా నిర్వహించారు. కొల్లాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ ఆజ్మీ ఆధ్వర్యంలో వరంగల్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు మొదటి సారి ఓటు హక్కు కల్పించుకుంటున్న వారికి అవగాహన కల్పించారు. సూపర్వైజర్ అనిత,కో-ఆర్డినేటర్ చైతన్య, అంగన్వాడి టీచర్లు, గూడూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి ఆధ్వర్య లో అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కొల్లాపురం రైతులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరు పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

కర్రతో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను గాయపరిచిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్.జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత పోచారం గ్రామానికి చెందిన తత్తూరి రామూర్తి, తుత్తూరి శశి కుమార్‌లకు, ఇదే గ్రామానికి చెందిన పప్పుల సురేందర్, అతని తల్లి ముత్తమ్మలకు తమ ఇండ్ల సమీపంలో ఉన్న చింత చెట్టు కొమ్మలను నరికే విషయంలో వివాదం జరగగా రామూర్తి, శశి కుమార్‌లపై కర్రతో దాడి చేసి గాయపరిచారని బాధితుడు శశి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాయపరిచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి



నవతెలంగాణ-గార్ల

విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని మహిళ రైతు బాడిషా లక్ష్మీకి చెందిన లక్ష రూపాయలు విలువ చేసే పాడి గేదె గార్ల సమీపంలోని పొలాలలో గడి మేసేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెంది నష్టపోయిన మహిళ రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత మహిళ రైతు బాడిషా లక్ష్మీ ప్రభుత్వాన్ని కోరారు.

జయ్యారంలో ఆయిల్ ఫామ్ దగ్ధం



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని జయ్యారం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోట దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో మధ్యాహ్నం మంటలు చెలరేగాయని తెలిపారు. వెంటనే రైతు రాజుకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించామన్నారు. రాజు తోట వద్దకు వెళ్లే సరికి డ్రిప్పు పైపులు పూర్తిగా కాలిపోయినట్లు రైతు బోరున విలపించాడు. లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్టు మూడున్నర ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటను సాగు చేసినట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రాజు వేడుకుంటున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం నేలమట్టం

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రమాదవశాత్తు తెలంగాణ తల్లి విగ్రహం నేలమట్టమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి రాజేశ్వర్, జీవన్ ఓ ప్రైవేట్ కంపెనీకి ఆర్డర్ ఇస్తే కాంక్రీట్ సిమెంట్, అవసరం లేకుండా ఐరన్ మెటీరియల్‌తో రెడీమేడ్‌గా పది లక్షల రూపాయలతో ఆధునిక హంగులతో ఇంటిని నిర్మించి ఇచ్చారు. ఇందులో నలుగురు సభ్యులు ఉన్న కుటుంబానికి సరిపోయే అన్ని వసతులు ఉన్నాయి. రెడీమేడ్ ఇంటిని క్రేన్ సహాయంతో ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పాక్షికంగా దెబ్బతిని కూలీ కింద పడి పోయింది. స్థానికులు మందలించగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని అదే స్థానంలో ఉంచారు. ఈ విగ్రహం ఉద్యమం కాలం నుంచి ప్రారంభానికి నోచుకోలేదు.



కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి



నవతెలంగాణ-మహబూబాబాద్

పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాలు అవలంభిస్తూ దేశ ప్రజానికాన్ని, కార్మిక వర్గాన్ని మోసగించిన బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాధవి ప్రసంగిస్తూ బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం 29 చట్టాలను సవరించి సంఘాలు పెట్టుకునే, సమ్మె చేసే హక్కు లేకుండా, పని గంటలు పెంచేలా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. రవాణా రంగ కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఎంవి యాక్ట్ చట్ట సవరణ చేసిందని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా శ్రమ దోపిడీకి పాల్పడిందని వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో పాటు సామాజిక న్యాయం వంటి అంశాల్లో అనేక సవాళ్లు ఎదుర్కొన్నామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మిక వర్గం తమ ఓటుతో బిజెపిని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరించి కట్టు బానిసలుగా మార్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 138వమేడేను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దార స్నేహబిందు, జల్లే జయరాజు, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, రాపోలు వీరన్న, కారపాటి వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి : వ్యాకాస



నవతెలంగాణ-మహబూబాబాద్

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి తెచ్చిన ఉపాధి చట్టానికి తూట్లు పొడిచిన బిజెపిని ఓడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం రెడ్యాల గ్రామంలో ఉపాధి పనులను సందర్శించి కూలీల సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో గ్రామీణ పేదలఉపాధి కోసం కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచిన బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ చట్టంలో ఏబీపీఎస్ నూతన పద్ధతులను తీసుకువచ్చి కూలీల కందాల్సిన వాటిని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. గతంలో ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇచ్చేదని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని, కూలీలకు గ్రూపుకు టెంటు, మంచినీళ్ల సౌకర్యం, పనిముట్లను గత ప్రభుత్వం అందించిందని, బిజెపి వాటిని రద్దు చేసిందని తెలిపారు. 2016 నుంచి దేశంలో కూలీలకు వంద రోజులు ఉపాధి కోసం 2 లక్షల కోట్లు కేటాయించాలని తెలిసిన బిజెపి ప్రభుత్వం ఏటేటా ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. పనిచేసిన కూలీలకు వారాంతంలో ఉపాధి సిబ్బంది కూలీలకు పేస్లిప్పు ఇచ్చి వారి వేతనాలను తెలిపేదని, నెలల తరబడి చేసినా వేతనాలు అందడంలేదని కూలీలు వాపోతున్నారు. సామాజిక తనిఖీలు సమగ్రంగా జరగాలని, అవినీతి అక్రమాలు విచ్చలవిలుగా జరుగుతున్నాయని తెలిపారు. సామాజిక తనిఖీల్లో లక్షల కొద్ది రూపాయలు అవినీతి అక్రమాలలో రికవరీలు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, శేషం, ప్రశాంత్, గణేష్, దేవేందర్, నూకల అరుణ, చింతల రాజు, గూడూరు వెంకటరెడ్డి, చెరుకుపల్లి మల్లయ్య, నందిపాటి వినోద్, కొమ్ము వెంకన్న, జక్కుల రమ, గొందు దేవేందర్, చింతల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి : పద్మ సీతారాం నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని ఏటిగడ్డ ప్రాంత అభివృద్ధికి హనుమాన్ గుట్ట ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం పార్టీ కౌన్సిలర్ బానోతు పద్మ సీతారాం నాయక్ కోరారు. మంగళవారం పట్టణంలోని నర్సంపేట రోడ్డులో గల హనుమాన్ హిల్స్ (దేవుని గుట్ట) మీద ఉన్న శ్రీ అభయాం అంజనేయ స్వామికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి గుట్టపై చేపట్టే ఆలయ నిర్మాణం, హనుమాన్ విగ్రహం తదితర ప్రతిపాదిత పనులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం స్థానిక కౌన్సిలర్ పద్మ సీతారాం నాయక్ మాట్లాడుతూ వార్డులో ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వార్డులో ఉన్న అటువంటి అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు స్థలం, నిధులు, పట్టణంలోని నిరుపేదలు కట్టుకొని ఉంటున్న ఇండ్లకు పట్టాలు ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, అలాగే వార్డు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇంటి పట్టాలు ఇంటి నెంబర్‌కు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, మంగళంపెల్లి కన్న, గోగుల రాజు, అంబాల శివకుమార్, దేవాలయ ట్ర స్టు కాశెట్టి లక్ష్మణ్, అనుమాల వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, గోపాల్ గిలాడా, జంగాల మంగపతిరావు, మాధవపెద్ది వెంకట్ రెడ్డి, అంగోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి : డీఈవో



నవతెలంగాణ-మరిపెడ

వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉపాధ్యాయలను ఆదేశించారు. మండలంలోని తానంచర్ల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని, ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని వండుతున్నారా..? అని అడిగి నిర్వాహకులను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని, వారిముందే విద్యార్థుల యొక్క పఠనసామర్థ్యాన్ని, పాఠశాల, జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు.పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులతో మాట్లాడి పలు సూచనలను వారిచేత స్వీకరించారు.అలాగే తల్లిదండ్రులకు కూడా పలు సూచనలను అందించారు. ఉన్నత చదువులు చదివి గుర్తింపు కలిగిన ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉండడం బాధాకరమని వారి తల్లిదండ్రులు జిల్లా అధికారికి సూచించారు. ఇప్పటికైనా ఈపాఠశాల పైన ప్రత్యేకమైన శ్రద్ధ జిల్లా అధికారులు పెట్టాలని పేరెంట్స్ డీఈఓను కోరారు. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రత్యేక క్యాంపస్ చేపట్టి, సమీప గ్రామాల నుండి విద్యార్థులను అడ్మిట్ చేసుకోవాలని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను తప్పనిసరిగా పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఇన్చార్జి ఎంఈఓ పూల్ చంద్, ప్రధానోపాధ్యాయులు సంతోష్, అనితాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీకి గుణపాఠం చెప్పాలి : ఐఎఫ్‌టీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో పట్టణంలో ఐదుగురు కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8గంటల పనిని 12 గంటల పనిగా మార్చిన దేశ ప్రధాని మోడీ ఫాసిస్ట్ పాలనను తిప్పి కొట్టాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యం పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. అంతర్జాతీయ కార్మిక హక్కుల పోరాట దినం మే 1న పెద్ద ఎత్తున నిర్వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్మికుల 8 గంటల పనిని 12 గంటలుగా మార్చి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును, వేతనాలను పెంచుకునే హక్కు రద్దు చేసిన మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు ముఖ్యంగా గుజరాతి అదానీ, అంబానీలకు ఆర్థిక లబ్ధి చేకూర్చటం కోసం 46 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా మార్చారని ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి,జిల్లా కోశాధికారి కే.సంపత్ కుమార్, జిల్లా నాయకులు నేరేళ్ల బలరాం, మంగళపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కవిత నామినేషన్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాలోతు కవిత నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ఎంపీ కవిత తన క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, హరిప్రియ, శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, బడే నాగజ్యోతి పాల్గొన్నారు.





ఖమ్మం కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థిగా ఆర్‌ఆర్‌ఆర్

- మరిపెడ కాంగ్రెస్‌లో హర్షం

నవతెలంగాణ- మరిపెడ

ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డి తనయుడు రామ సహాయం రఘురాంరెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. మంగళవారం ఖమ్మంలో ఆయన కాంగ్రెస్ రాష్ట్రనాయకులు నూకల నరేష్ రెడ్డితో కలిసి నామినేషన్ వేశారు. ఉత్కంఠమధ్య కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు కాంగ్రెస్ టికెట్ కేటాయించడంపై డోర్నకల్ నియోజకవర్గం ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బలరాం నాయక్ గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ-గూడూరు

ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునావత్ రాధా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంగళవారం రాజనపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆదేశాల మేరకు రాజన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామల శేఖర్, మూయబోయిన వెంకన్న, ఉపేందర్ మండల సమన్వయకమిటీ సభ్యుడు కన్నబోయిన వెంకన్న, పెసర్ శివ, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, పందుల ప్రవీణ్, రవి, ఏలియా, గడ్డం రమేష్, లక్ష్మయ్య, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.



యువతను కాపాడుకుందాం : ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి,కల్తీకల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మంగళవారం అవిష్కరించారు. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా మనందరి లక్ష్యమని ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టాస్క్ ఫోర్స్ డిఎస్పీ గంద్రతి మోహన్, సైబర్ క్రైమ్ డిఎస్పీ, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హతిరం నాయక్, తొర్రూర్ సీఐ సంజీవ పాల్గొన్నారు.

సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

- ప్రధానమంత్రికి కోటి ఉత్తరాలతో విజ్ఞప్తి : డాక్టర్ పరికిపండ్ల అశోక్



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి రైలులో సాధారణ భోగీల సంఖ్యనుఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు వన్నాల సాగర్ ఆధ్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని సామాజిక బాధ్యతగా టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూఢిల్లీ-110011 చిరునామాకు అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. వివరాలకు 9989310141లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగా అమరేందర్, చంద రాజు, లాడెన్ వెంకన్న, సుంకా సందీప్, బోమ్మడి రమేష్, శ్రీనివాస్, రామయ్య, సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రాథమిక పాఠశాల జంగిలిగొండలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన కొత్త వెంకట రెడ్డి దంపతులను తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ కొత్త వెంకటరెడ్డి ఉపాధ్యాయునిగా 35 సంవత్సరాలకు పైగా వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శినికి రూ.5000విరాళం అందజేసి పత్రిక నిర్వాహనకు తమ వంతు సహకారం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బలాస్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, ఏ.సువర్ణ, నాయకులు బందెల రాజు, మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ పాల్గొన్నారు.

ప్రతాప్ రెడ్డి సేవలు అభినందనీయం



నవతెలంగాణ-పెద్దవంగర

సుదీర్ఘ కాలంగా విద్యార్థుల ఔన్నతి కోసం పాటుపడిన పాకనాటి ప్రతాప్ రెడ్డి సేవలు అభినందనీయమని చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు గుర్రం శేఖర్ అన్నారు. చిన్నవంగర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ మంగళవారం ఆయన పదవీ విరమణ చేయగా, అభినందన సన్మాన కార్యక్రమానికి వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది నేడు పదవి విరమణ పొందుతున్న ప్రతాప్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన గడ్డపై విధులు నిర్వర్తిస్తూ, పదవీవిరమణ చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కస్తూరి నరేష్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమారపు ఐలయ్య, సోమయ్య ప్రభాకర్ రెడ్డి, వెంకన్న, జనార్ధన్, ఆంజనేయులు, మురళీ, మధుసూదన్, రంజిత్, భీమ నాయక్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగమణి, కవిత, శ్రీనివాస్, అజయ్, యాకుబ్ రెడ్డి, రాయలు, సీఆర్పీలు సంతోష్, రంగన్న, పల్లవి పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు, సత్ఫలితాల సాధనే లక్ష్యం



నవతెలంగాణ-మహబూబాబాద్

వచ్చే రెండేళ్లలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యా ప్రమాణాలు, ఫలితాలు సాధన కోసం వినూత్న ప్రణాళిక రూపొందించినట్లు ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు తెలిపారు. విద్యార్థుల సామాజిక, ఆర్థిక, విద్యా స్థాయిలు గురించి నేటి నుండి 27 వరకు 4 రోజుల పాటు ఇంటింటా సర్వే నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. డోర్నకల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి, తల్లిదండ్రులకు తమ ఉద్దేశ్యాన్ని వివరించడం, వారి బిడ్డల భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం తాము జరిపే ప్రణాళికలో భాగస్వాములు కావాలని కోరతామన్నారు. దాతల సహకారంతో 32 వేలతో ఫండ్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు చైర్మన్ నల్లా అప్పిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో మంజులత, డి.రమేష్, అమీనా, వసంత రాణి, సురేష్ బాబు, బిచ్చా, దమయంతి, ఫహీం, కృపాకాంత, రాం నాయక్, శేషు కుమారి, భవానీ, కమల, ఏ.రమేష్, సలోమీ, శ్రీ లక్ష్మి, జహీద, ఉపేంద్ర పాల్గొన్నారు.

పాఠశాలలకు సిమ్ కార్డులు పంపిణీ



నవతెలంగాణ-నెల్లికుదురు

పాఠశాలలకు ఆన్లైన్ పనుల నిర్వహణకై పాఠశాలలకు ప్రభుత్వం సిమ్ కార్డులను పంపిణీ చేసినట్లు మండల నోడల్ ఆఫీసర్ ఏ.రాందాస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం జియో 4 పోస్ట్ పెయిడ్ సిమ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ డిస్ట్రిబ్యూషన్ యుడైస్ ప్లేస్, పాఠ్య పుస్తకాల పంపిణీ తదితర ఆన్లైన్ పనులను నిర్వహించటానికి 2023 సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేసింది. సంబంధిత ట్యాబులు పనిచేయటానికి ఇంటర్నెట్ సౌకర్యం కొరకై ప్రస్తుతం ఆ ట్యాబ్‌లకు జియో 4-జి పోస్ట్ పెయిడ్ సిమ్ కార్డులను అందజేశారు. మండలంలోని 14 ప్రాథమికోన్నత, 34 ప్రాథమిక పాఠశాలలకు మొత్తం 48 పాఠశాలలకు సిమ్ కార్డులు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బొమ్మరాతి సాయిలు, లింగారెడ్డి, సురేష్ రెడ్డి, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, సిఆర్పిలు బైరు కవిత, జంపాల కవిత, ధరావత్ రవి, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

ఈదురు గాలులకు కూలిన చెట్టు



నవతెలంగాణ-గణపురం

మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని ఓద్దుల సరోజన ఇంటి ఆవరణలో ఉన్న చెట్టు ఈదురు గాలులకు కుప్పకూలింది. సోమవారం రాత్రి భారీ ఎత్తున ఈదురు గాలులు రాగా చెట్టు కూలడంతో ఇంట్లో నుంచి హుటాహుటిన బయటికి వచ్చిన సరోజనకు పెను ప్రమాదం తప్పింది . ఈ ఘటనలో ఇంటి పైకప్పు ధ్వంసం అయిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉత్తమ మోటివేషనల్ ట్రైనర్‌గా రమేష్



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన రమేష్ వృత్తి రీత్యా హన్మకొండలోని ఏకశిలా జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. ఆదివారం నల్గొండలో జరిగిన కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్, ఇంటర్నేషనల్ సర్టిఫికెట్, బెస్ట్ ట్రైనర్ అవార్డు సీనియర్ సివిల్ జడ్జి డివికో తేజో కార్తీక్ చేతుల మీదుగా అందుకున్నారు. సోమవారం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్య, లక్ష్య సాధన, సమయపాలన, మెమరీ టెక్నిక్స్ నేర్పిస్తూ తనవంతు సేవలందిస్తున్నట్టు చెప్పారు. ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా సుదర్శన్, శ్యామ్ రాథోడ్, చెన్నయ్య, సూరారం గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

వంతెనలా ?..పేక మేడలా ?

- గాలి దుమారానికే కూలిన వంతెన
- తప్పిన పెను ప్రమాదం...
- నాణ్యత లోపమా ? మరేదైనా కారణమా ?



నవతెలంగాణ-భూపాలపల్లి/టేకుమట్ల

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, పాలకుల పర్యవేక్షణ లోపంతో వంతెనలు పేక మేడల్లా కూలిపోతున్నాయి. నిర్మాణ దశల్లోనే బ్రిడ్జిలు కూలుతుండడంతో నాణ్యతా ప్రమాణాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సోమవారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిల్లపల్లి-పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన బెడ్లు గాలి దుమారానికి కుప్పకూలి తాత్కాలిక రోడ్డుపై పడ్డ ఘటనే నిదర్శనం. నాలుగు దశాబ్దాలపాటు నిలవాల్సిన వంతెనలు నాలుగు రోజులకే ఇలా కూలాడంపై అధికారులు, కాంట్రాక్టర్ పనీ తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇందుకు సంబంధిత గుత్తేదారు, అప్పటి ఎమ్మెల్యే, జెడ్పీటీసీ పూర్తి బాధ్యత వహించాలని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే.....

ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై వంతెన నిర్మిస్తున్నారు. 2016 ఆగస్టులో రూ.49కోట్లతో వంతెన పనులకు శంకుస్థాపన చేయగా పనులు ప్రారంభించారు. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో తొమ్మిదేండ్లుగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పవరకు 50శాతం పనులు మాత్రమే పూర్తయినట్టు స్థానికులు తెలుపుతున్నారు. ఈక్రమంలో సోమవారం రాత్రి వంతెన కూలింది. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఒకవైపు వంగినట్టు సమాచారం. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో బ్యాలెన్స్ తప్పి వంతెన కూలినట్టు తెలిసింది. దీంతో రెండు జిల్లాల మధ్యలో రాకపోకలకు అంతరాయమేర్పడింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. గత వర్షాకాలం లోనూ బ్రిడ్జి బీమ్‌లు సైతం కొట్టుకుపోయి పిల్లర్లు దెబ్బతిన్నాయి. తాజాగా బ్రిడ్జిపై ఉన్న సిమెంట్ గడ్డర్స్ కింద పడ డంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా నాసిరకం నిర్మాణ పనులా ? లేక మరేదైనా కారణమా తెలియాల్సి ఉంది.

సగం బిడ్లు కూడా పూర్తి కాలేదు...

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాసిరకంగా పనులు చేపట్టడంతో పలు బిడ్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. 2016లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. 23 పిల్లర్లకు ఇప్పటివరకు సగం బిడ్లు కూడా పూర్తి కాలేదు. ఇంతలోనే రెండు పిల్లర్ల మధ్య బిడ్లు కూలిపోయాయి. నిత్యం టేకుమట్ల మండలం నుండి ఓడేడు మీదుగా వందలాది మంది పెద్దపల్లి, గోదావరిఖని, మందమర్రి, మంచిర్యాల పట్టణాలకు ప్రయాణిస్తుంటారు. వర్షాకాలంలో వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఓడేడు గర్మిళ్లపల్లి గ్రామస్తులు మానేరులో తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకుంటారు. మళ్లీ వరద ఉధృతులతో మట్టి రోడ్డు తెగిపోతోంది. టేకుమట్ల నుండి గోదావరిఖని, పెద్దపల్లికి ప్రయాణించాలంటే కరీంనగర్ జిల్లా జమ్మికుంట మీదుగా ప్రయాణిస్తారని, దానివల్ల సుమారుగా 50 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతెన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారి నిత్యం రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అదృష్టవశాత్తు అర్ధరాత్రి కావడం.. ఆ రహదారిపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గత జూన్‌లో వరదలకు టేకుమట్ల-రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్యలో చలివాగుపై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకుపోయింది. ఇప్పుడు నిర్మాణం పూర్తికాకుండానే గాలి దుమారానికి వంతెన కూలడంతో విమర్శలొస్తున్నాయి.

విద్యార్థులకు కంటి పరీక్షలు



నవతెలంగాణ - ములుగు

ఈనెల 8 నుండి 23 వరకు జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో ఒకటి నుండి పదో తరగతి విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ, పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ సంయుక్తంగా కంటి పరీక్షలు నిర్వహించారు. మంగళవారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిం చారు. మొత్తం 2647మందికి గాను 1104 బాలురు 1543 బాలికలకు కంటి పరీక్షలు చేశారు. ఇందులో 119మందికి గాను 39మంది బాలురు, 80 మంది బాలికలకు కళ్లద్దాలు అవసరమని ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టారు. 19 మందికి ఇతర కంటి సమస్యలు గుర్తించి వరంగల్ ప్రాంతీయ కంటి ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేష్, కంటి పరీక్షల నిపుణులు రాజన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు పాఠశాలలో చేరాలి

ఎంఈఓ గొంది దివాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని ఎంఈఓ గొంది దివాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కే రఘురాం అధ్యక్షతన నిర్వహించారు. ఎంఈఓ గొంది దివాకర్ హాజరై మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ప్రవేశం పొందాలన్నారు. మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ సోమారెడ్డి మాట్లాడుతూ.... 'మన ఊరు మనబడి' కింద పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించారని, బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం, తదితర సౌకర్యాలు కల్పించారని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం తరగతి వారీగా పిల్లలు ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై కన్నయ్య, కె రమేష్, బి సూర్య, ఎస్ రాజు, ఐఈఆర్పి రమేష్, ఎంఆర్‌సి నుంచి విష్ణు, రజిత, బిక్షపతి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిది

పాఠశాల చైర్‌పర్సన్ కాయిత పద్మకుమారస్వామి



నవతెలంగాణ - ములుగు

విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాస్థాయిలో పాఠశాల ప్రగతిని ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల కృషి వెల కట్టలేనిదని ములుగు మండలం బరిగలపల్లి ఎంపీపీఎస్ పాఠశాల నూతన చైర్‌పర్సన్ కాయిత పద్మ కుమారస్వామి అన్నారు. మంగళవారం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని పాఠశాలలో చేర్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల పురోగతికి సహకరించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలు, ప్రతిభ చాటిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గరిగ లతనర్సింగరావు, వీరబోయిన రాజేందర్, రానబోయిన నారాయణ స్వామి, రాజేష్, కిషన్, శ్రీధర్, రాజయ్య ,సతీష్, సుధ, సరిత విజయలక్ష్మి జయ అనూష, స్వప్న, వజ్ర, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మహదేవపూర్

ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ధన్వాడ, రేగులగూడెం, గంగారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ధాన్యం శుభ్రపరుచుటలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యపు రాసులు తడవకుండా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సాయంత్రం సమయాలలో ఆకస్మికంగా ఈదురు గాలులు, వర్షం సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యపురాసులు తడవకుండా టార్పాలిన్స్‌తో కప్పి భద్రపరచాలని తెలిపారు. విక్రయించిన ధాన్యానికి రైతులకు నిధులు చెల్లింపుకు బ్యాంకు పాసు పుస్తకం, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీడ కోసం షామియనాలు, తాగునీరు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తప్పని సరిగా రిజిస్టర్ నిర్వహించాలని, కొనుగోలుకు వచ్చే రైతుల వివరాలను క్రమ సంఖ్య ఆధారంగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఒకేసారి ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకురాకుండా దశలవారీగా తెచ్చే విధంగా వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. తాలు, పొల్లు, పొట్టు వంటి వ్యర్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఎలాంటి కటింగ్ లేదని 40.650 కిలోలు మాత్రమే బరువు వేయాలని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

రైతులకు అవగాహన




నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని రంగాపురం గ్రామంలో పోలునేని రాజేశ్వర్ రావు రైతు ఆయిల్ ఫామ్ తోటలో మంగళవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల్లో పూత తీసివేసే (అబ్లేషన్)పద్ధతిపై ఉద్యాన, పట్టు శాఖల అధికారి సంజీవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ పామ్ మొక్క నాటిన 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుందని, పూత తీయడానికి ఉపయోగించే శూలం లాంటి అబ్లేషన్ ఇనుప పరికరాలను సువెన్ అయిల్ నర్సరీ రేగొండ మండలం నుండి గాని, ఈజి ఫామ్ టూల్స్ కంపెనీ, జాజుల కుంట, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ ద్వారా ఖరీదుపై పొందవచ్చన్నారు. వేసవిలో ఆయిల్ ఫామ్ మొక్కల పాదుల్లో జనుము, జీలుగ విత్తనాలను విత్తుకుని తగిన ఎరువులను వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, ఉద్యాన అధికారులు సునీల్ కుమార్, ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారి అరవింద్, రైతులు రాజేశ్వరరావు, భూమా రావు, శేషగిరిరావు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణను ఆదిరించాలి

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాను సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గం లోని పలు మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో భారీగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాల్లో శ్రీనుబాబు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజా ర్టీతో గెలిపించి బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ మాట్లాడారు స్వర్గీయ శ్రీపాదరావు జీవితం స్ఫూర్తిదా యకమన్నారు. అందరూ తనను ఆశీర్వదిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎకరాకు కోటి రూపాయలు ఇవ్వాలి

- గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను అడ్డుకున్న రైతులు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మంచిర్యాల నుండి వరంగల్ వరకు చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో తనకున్న రెండు ఎకరాల భూమి పోతుందని ఎకరానికి కోటి రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రంగాపురం గ్రామానికి చెందిన రైతు బాల్ల రామయ్య డిమాండ్ చేశాడు. మంగళవారం మండలంలోని రంగాపురం గ్రామ శివారులో అధికారులు చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే మంచిర్యాల జిల్లా నుండి హనుమకొండ జిల్లా ఉరుగొండ వరకు మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, మేదరమెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాల ద్వారా వెళ్తుంది. తహసీల్దార్ సునిత ఆధ్వర్యంలో మండల అధికారులు సర్వే నిర్వహిస్తుండగా రైతులు పురుగు మందు డబ్బాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ సర్వేను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ భూమి పోతే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు భూమి కావాలంటే భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ఎకరానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని, లేదంటే తమ శవాలపై రోడ్డు వేసుకోండని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసులు వేశామని, స్టే ఉండగా ఏ విధంగా సర్వే చేపడుతున్నారని అధికారులను నిలదీశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వే అంటూ నాలుగు సంవత్సరాలుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వాణిజ్య పరమైన పంటలకు అనుకూలమైన భూములని, ఇతర దేశాలకు ఇక్కడ నుంచి మిర్చి ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కుని జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడితే ఆత్మహత్యలే దిక్కన్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతుల భూములు ఎంత వరకు రోడ్డుకు పోతున్నాయి, నష్టం ఎంత జరుగుతుందని అంచనా వేసేందుకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడిశెట్టి మొగిలి, శ్రీరాం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- చెరువు ఆక్రమణల పరిశీలన
- కరకట్ట నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-మంగపేట

మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి వెళ్లారు. గుట్టపైకి వద్దులు, వికలాంగులు సులువుగా చేరుకోవాడానికి అవసరమైన ఎస్కలేటర్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. మల్లూరు గ్రామంలో ఆక్రమణకు గురైన అత్తచెరువు, కోడలు చెరువును సందర్శించి ఆక్రమణలు తొలగించి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గోదావరి కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం నష్టపరిహారం అందిస్తామని అన్నారు. కరకట్ట నిర్మాణానికి సహకరించాలని కోరారు. మంగపేట బోరు నర్సాపూర్ గ్రామాల మధ్య గౌరారం బ్రిడ్జిని సందర్శించి వర్షాకాలం వరదల సమయంలో బ్రిడ్జి వద్ద ముంపు సమస్యపై నివేదికలు రూపొందించి అందజేయాలని ఎంపీడీఓ కృష్ణప్రసాద్‌కు సూచించారు. అనంతరం మల్లూరు గ్రామంలో ఆక్రమణకు గురైన అత్త చెరువు, కోడలు చెరువులను పరిశీలించి చెరువు శిఖం భూముల ఆక్రమణకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు ప్రతి చెరువు పై సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని, చెరువుల చుట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల స్పెషల్ ఆఫీసర్ తుల రవి, తహ సీల్దార్ వీరాస్వామి, డీటీ మల్లేశ్వర్‌రావు, ఇరిగేషన్ డీఈ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

బలరామ్‌నాయక్‌ను ఆదరించాలి

- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పైడాకుల అశోక్ హాజరై మాట్లాడారు. సీతక్కను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్నారు. కక్షపూరితంగా కొందరు బీఆర్ఎస్ గుండాలు సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. గత ఇరవై ఏండ్లలో ఒక్క అవినీతి మచ్చ లేని నాయకురాలు సీతక్క అని అన్నారు. ఈనెల 25న ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో ములుగు నియోజకవర్గ విస్తృతస్థా యి సమావేశం ఉంటుందని, మంత్రి సీతక్క, మహ బాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరవుతారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల ఇన్ చార్జీలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండేం శ్రీకాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కవిత గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ మండల కన్వీనర్‌లకావత్ నరసింహ



నవతెలంగాణ-గోవిందరావుపేట

పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ కవిత గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ నూతన మండల కన్వీనర్ లాకావత్ నరసిం హ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీ అభ్య ర్థి కవిత నామినేషన్ పర్వానికి ఎంపీపీ సూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నరసింహ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మ కంతో మండల కన్వీర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబుకి అలాగే మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌కు ములుగు జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతికి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌కు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల మాజీ రైతు కోఆర్డినేటర్ పిన్నెటి మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మోహన్ రాథోడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అందరిని కలుపుకొని బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్తానన్నారు. అనంతరం ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కవిత నామినేషన్ పర్వానికి వెళ్లారు.

రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- ములుగు మండల ఎన్నికల ఇన్‌చార్జిలు భానోత్ రవిచందర్, బొక్కా సత్తిరెడ్డి



నవతెలంగాణ - ములుగు

రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అని ములుగు మండల ఇన్‌చార్జిలు భానోత్ రవిచందర్, బొక్కా సత్తి రెడ్డి అన్నారు. ములుగు మండలం రామచంద్రపూర్-3 క్లస్టర్ పరిధిలో మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళ వారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లా డారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించి మంత్రి సీతక్కకు బహుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్ ఇన్‌చార్జిలు వాకిటి రామకృష్ణ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, సాదం సాంబయ్య, గ్రామ కమిటీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం ఏప్రిల్ 24, 2024 www.navatelangana.com

రుమటాలజీ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలో మంగళవారం ఏషియన్ మాల్ రుమటాలజిస్ట్ సెంటర్ డాక్టర్ వి సునీల్ సీనియర్ రుమటాలజిస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 150మంది పేషెంట్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆహార అలవాట్లను మార్చుకోవాలి, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లు నిద్రలేమి మొదలగు ఆరోగ్యానికికారణాలు అని తెలిపారు. సరైన నిద్ర మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, ప్రతిరోజు కనీసం 30నిమిషాలు వ్యాయామం చేయాలని సూచించారు.



కార్యక్రమంలో మేనేజ్మెంట్ ఎం .మధుకర్,సురేష్, సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ ప్రయోగ పరీక్షల నిర్వహణపై వచ్చిన వార్తలు నిజాలు కాదు

నవతెలంగాణ- నయీంనగర్

ఫార్మసీ ప్రయోగ పరీక్షల నిర్వహణపై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ తెలిపారు. 23వ తేదీ (మంగళవారం) కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను అయన ఖండిస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ నెల 18న ఉదయం 10గంటలకు విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో జరుగుతున్నా బి.ఫార్మసీ మూడో సెమిస్టర్ "ఫిజికల్ ఫార్మస్యూటిక్స్" ప్రయోగ పరీక్ష సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆకస్మిక తనిఖీల్లో కాపీ కొడుతూ పట్టుబడిన 9మంది విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రయోగ పరీక్షను నిలిపి వేసి మిగితా విద్యార్థులకు ప్రయోగ పరీక్షా పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు జరుగలేదు అని, పరీక్షలకు సంబంధించిన క్రమ శిక్షణ నిబంధనల విషయంలో విశ్వవిద్యాలయ కళాశాల, అనుబంధ కళాశాల విద్యార్థులు అనే బేధాభావాలు ఏమీ లేవన్నారు. ప్రయోగ పరీక్షల నిర్వహణ లో పూర్తి పారదర్శకత, జవాబుదారి తనం తో వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. పత్రికల్లో వచ్చిన సమాచారం ప్రకారం విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల లో రసాయనాలు, ఎక్విప్మెంట్ లేవు అనటం పూర్తిగా అవాస్తవం అని తెలిపారు, అవసరమైతే పరిశీలించు కోవచ్చు అని కూడా తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని, అది జీవితంలో ఒక భాగం అని మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి అన్నారు. జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పాక రమేష్‌బాబు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ మహోత్సవ సభలో లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు బండి రమేష్ విద్యార్థుల విద్యా అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశాడని అన్నారు. వత్తియే దైవంగా భావించి నిరంతరం కృషి చేసిన ఉపాధ్యాయుల వలనే నవ సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని దబ్బీర్‌పేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న మోతీలాల్ ఈ నెలలో పదవీ విరమణ ఉండడంతో సహ ఉద్యోగులు పదవి విరమణ సన్మానాన్ని మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. అనంతరం వారు పాఠశాలకు, విద్యార్థులకు చేసిన సేవలు జ్ఞాపకం చేసుకొని కొనియాడి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తారని,పదవీ విరమణ పేరుతో విద్యార్థులకు దూరమైనప్పటికీ విద్యాభివృద్ధిలో తమ వంతు పాత్ర ఎప్పటికీ ఉంటుందని సన్మాన గ్రహీత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డీటీఎఫ్ బాధ్యులు జగన్, పీఆర్టీయూ బాధ్యులు వీరన్న, బానోత్ వీరన్న పాల్గొన్నారు.

యూత్ నాయకులతోనే పార్టీ పటిష్టత

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు

నవతెలంగాణ-శాయంపేట

యువజన నాయకులతోనే పార్టీ పటిష్టత జరుగుతుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, నియోజకవర్గ అధ్యక్షులు బడితల ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు మండల పరిధిలోని 24 గ్రామాలకు చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాయంపేట టౌన్ కమిటీ అధ్యక్షుడిగా మారపల్లి పీటర్, ప్రధాన కార్యదర్శిగా కోల నాగరాజులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

నవతెలంగాణ-దామెర

మండలంలోని పులుకుర్తి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మెంతుల రాజు, పేరుక సత్యం, గన్ను సతీష్, పెంచాల జగన్ భక్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-హనుమకొండ



దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, మోడీ నుండి ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదాన్ని నిలువరించేందుకే సీపీఐ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డితో కలిసి కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సీపీఐ జిల్లా, మండల కార్యదర్శులు,ముఖ్య నాయకులతో సమావేశమై మే 13న జరిగే వరంగల్ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలను మోడి తన గుప్పిట్లో పెట్టుకుని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టి ప్రజల తీర్పును అపహాస్యం చేశారని అన్నారు. మరోవైపు ఐక్యంగా ఉన్న దేశ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెట్టి రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో ఖచ్చితంగా బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపిస్తామని చెప్పారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను రోడ్డు పాలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు,బీసీలు, మైనారిటీల వ్యతిరేక పార్టీగా బీజేపీ మారిందని, అలాంటి బీజేపీ ని ఖచ్చితంగా ఓడించి తీరుతామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, కె. రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు టి. విశ్వేశ్వర రావు, ఎస్ కె బాష్ మియా, మద్దెల ఎల్లేష్, శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టిన కారు

-యువకుడు మతి పలువురికి గాయాలు

-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



జాతీయ రహదారిపై ఆగిన ఆటోను వెనకనుండి కారు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మతి చెందగా పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బుధరావు పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన ఆటో నర్సంపేట నుండి బుధరావుపేట చేరుకొని ప్రాథమిక పాఠశాల సమీపంలో నిలపగా.. నర్సంపేట నుండి కొత్తగూడెం వెళ్లే కారు వేగంగా వెనుక నుండి ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. ఆందోళనలో కారు డ్రైవర్ బ్రేకుకు బదులు ఎక్స్ లేటర్ తొక్కడంతో ఆటో నుండి దిగి రహదారిపై నడుచుకుంటూ వెళుతున్న షేక్ సులేమాన్ (34) పైనుండి దూసుకుపోయింది. సులేమాన్ అక్కడికక్కడే మతి చెందగా, అదుపుతప్పిన కారు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి ఆగిపోయినట్టు తెలిపారు. ప్యాసింజర్ ఆటోలో ప్రయాణిస్తున్నట్లు వారిలో లతీఫ్ బి, ఎలంశెట్టి సరిత, యాకుబ్ బి తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం తరలించినట్టు పేర్కొన్నారు. కారులో ప్రయాణించే వారికి స్వల్ప గాయాలు అయినట్టు తెలిపారు. ఎస్సై రఘుపతి, సిఐ రాజగోపాల్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టడంతో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన సమాచారాన్ని అందుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో మృతి చెందిన బుధరావు పేట గ్రామానికి చెందిన సులేమాన్(34) కుటుంబ సభ్యులను ఓదార్చి,సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, నాగరాజు, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి జోరుగా విరాళాలు

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకులస్వామి గుట్ట ప్రాం గణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతా రామాంజ నేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కోదాటి రమాదేవి- లింగా రావు తమవంతు సహాయంగా విరాళం రూ.21,116లు, దాడి సునీత-కుమార స్వామి దంపతులు రూ.15,116లు, అదే గ్రామానికి చెందిన కరిమిళ్ల యాదమ్మ-వేంకటేశ్వర రావు దంప తులు రూ..లు 10,11లు మంగళవారం నగదు రూప కంగా అందజేశారు.

కమ్యూనిస్టుగా బుచ్చమ్మ జీవితం ఆదర్శం

సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు అరూరి కుమార్

నవతెలంగాణ వరంగల్

కమ్యూనిస్టుగా బుచ్చమ్మ జీవితం ఆదర్శమని సీపీఐఎం జిల్లా కమిటి సభ్యులు అరూరి కుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధి 29 వ డివిజన్ రఘునాద కాలనికి చెందిన సీపీఐఎం నాయకుడు బోయపల్లి గాలయ్య తల్లి సీనియర్ కమినిస్టు నాయకురాలు బొయ పల్లి బుచ్చమ్మ తన స్వగామమైన ఆరు ట్లలో మృతి చెందగా రఘునాదకాలని సీపీఐ(ఎం) నాయకులు,కార్యాకర్తలు వెళ్ళి బుచ్చమ్మ పార్థివ దేహనికి పూలమాల వేసి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు .కార్యాక్రమంలో కోల్లోజు రమేష్, దామర శ్రీనివాస్, భారతపు వీరస్వామి, సౌరం ఆనందం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్‌తో పాటు 50మంది బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ చైర్మన్ గోల్కొండ సదానందం, మండల ప్రధాన కార్యదర్శి మలహల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడలరమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మారావుపేట జెడ్పీఎస్ఎస్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రాయపాటి రామలింగయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ముదిరాజ్ హాజరై ఆయనను సన్మానించి మాట్లాడారు. ఆరు సంవత్సరాల పాటు మెరుగైన విద్యనందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుహాసిని. బాబు, వీరన్న, బిల్ల రఘునాథరెడ్డి రమేష్ శివశంకర్ సజన , సి ఆర్ పి సతీష్ బెతి రవీందర్, జీడి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్య నాయకుల సన్నాక సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని బెగ్లూర్ గ్రామంలో మంగళవారం పార్టీ మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేశారని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మెరకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు ఫోలు మొండయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ములకల పోచమల్లు, యూత్ నాయకులు రాజేష్, తిరుపతి, సంతోష్, జయంతు మల్ల గౌడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ప్రధానోపాధ్యాయుడు దూలంకుమార స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని అన్నారు. తరగతి వారీగా పిల్లల ప్రదర్శనలను ఆహూతులు తిలకించారు. వచ్చే విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ప్రవేశం పొందాలన్నారు. ప్రభుత్వం మన ఊరు మనబడి కింద పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ రాగిజావ, మధ్యాహ్న భోజనం పథకం, వారానికి మూడు గుడ్లు, పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాంలు తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందుకూరి నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి, పరికి కోమల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దూడపాక రజిత, తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-గణపురం

కోటగుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కాకతీయుల శిల్ప సంపదని భావితరాలకు అందించాలని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు, పావన రాజ్యలక్ష్మి దంపతులు అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.



పంచాయతీ కార్యదర్శి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి పంచాయతీ కార్యదర్శి పల్లెబోయిన శ్రావణి మృతికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డీఎల్పీఓ త్రివిక్రమ్ ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి శ్రావణి మృతి బాధాకరమన్నారు. ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని వారి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగరీ త్యా శ్రావణి గ్రామంలో మంచి పేరు సంపాదించుకుందన్నారని, ఆమె మృతి బాధాకరమన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు



కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి, డీసీసీబీ చైర్మన్ మారినేని రవీందర్‌రావు నేతృత్వంలో తన అనుచరులతో కలిసి మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గాజర్ల అశోక్, బక్కిరెడ్డి, పున్నం చందర్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదావరి నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. మంగళవారం మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మం గళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు,గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ సిబ్బంది, గ్రామస్తులు, సేవాసమితి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మంథని ప్రాంత యువత జీవితాల్లో వెలుగు నింపుతా

- **మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**

నవతెలంగాణ-మహాదేవపూర్



ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రాత్రి మహదేవపూర్ మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో మహదేవపూర్ ప్రాంతంలో మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించి రైతులు నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే ఐదు అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే జూన్‌లో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు, డిగ్రీ చదువుకున్న యువతకు నెలకు రూ.8500 ఇస్తామన్నారు. కార్మికుకు కనీస వేతనాలు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన శ్రీపాదరావు సేవలు గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలు కన్నీరే మిగిలిందని అన్నారు. యువతకు ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. అక్రమంగా ఆస్తులను దోచుకున్న కుటుంబ పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మంథని పెద్దపల్లి ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, యువ నాయకుడు శ్రీనుబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీ రాణిభాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పీఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు కటకం అశోక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని

- **డీఎంహెచ్ఓ మధుసూధన్**

నవతెలంగాణ-మహాదేవపూర్



వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని డీఎంహెచ్ఓ చల్లా మధుసూదన్ అన్నారు. మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పంకెన ఆరోగ్య ఉపకేంద్రంలో మంగళవారం అభివృద్ధి చెందని మండలాల పరిధి ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలపై నీలంపల్లి, పంకెన, పలిమెల ఆరోగ్య ఉప కేంద్రాల ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వైద్యాధికారిని ఎం మౌనిక అధ్య క్షత వహించగా మధుసూధన్ హాజరై మాట్లాడారు. అభివృద్ధి చెందని మండలాల జాబితాలో ఉన్న పలిమెల మండలాన్ని అగ్ర స్థానంలో నిలపాలన్నారు. ఇందుకు సకాలంలో గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం అయ్యేలా ప్రోత్సహించడం, బరువు తక్కువగా పుట్టిన నవజాత శిశువుల సంరక్షణ, జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాలకనుగునంగా పలిమెల మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అభివృద్ధి చేయాలన్నారు. 30 సంవత్సరాలు దాటిన వారికి అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహనతో పాటు ఆరోగ్య పరిక్షలు చేయాలన్నారు. టీబీ నిర్మూలన దిశగా ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కొమురయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ నాగరాణి, ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ పునెం రామారావు, డాక్టర్ భాను ప్రకాశ్, చిరంజీవి, డీపీఓ మధుబాబు, డీడీఎం భాష్య నాయక్, ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రఘురామన్ డాక్టర్ విజయ్ కుమార్, మురళీధర్‌రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ నిర్మలా మేరి, సత్యనారాయణ, స్టాఫ్ నర్సులు స్వప్న, మరియా, ఫార్మసిస్ట్ లక్ష్మి సౌమ్య డీఈవో భ్యాల, శ్రీలత, పద్మ లావన్య, పుష్ప, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

అడవిలో యథేచ్ఛగా చెట్ల నరికివేత !

నవతెలంగాణ -తాడ్వాయి



అడవి.. తనను నమ్ముకున్నోళ్లకు, అమ్ముకున్నోళ్లకు మధ్య నలిగిపోతోంది. ఆక్రమణలు దౌర్జన్యాలు అటవీక చేష్టలకు చిక్కి శల్యమైపోతూ అరణ్య రోధన చేస్తుంది. పలుకుబడి గల పెద్దలు రాజకీయ ముసుగులోని స్థానిక నాయకులు, కబ్జాదారులు 'వనా'లను లేకుండా చేస్తున్నారు. వన జీవన విధానాన్ని నాశనం చేస్తూ, అడవులను నరికేస్తూ అడవుల నరికేస్తూ, ఆక్రమిస్తూ రకరకాల ముసుగుల్లో పర్యావరణ విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు.ఇందుకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట్ అటవీ ప్రాంతమే నిదర్శనం. బయ్యక్కపేట్ రహదారి వెంట సారలమ్మ గుంపుకు పోయే దారిలోని అడవి ప్రాంతం టేకు చెట్లు, వనాలు పూర్తిగా నరికి ధ్వంసం చేస్తు కబ్జాలకు పాల్పడుతున్నారు. ఫారెస్ట్ అధికారులు, స్థానిక నాయకుల కనుసన్నల్లోనే అడవిని నాశనం చేస్తున్నట్లు తెలిసింది. అటవీశాఖ అధికారులు మామూళ్ల మత్తులో అంటిముట్టనట్లు వ్యవహరిస్తు న్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి అడవులను నరుకుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వన ప్రేమికులు కోరుతున్నారు.

యువ నాయకుడు గడ్డం వంశీని ఆశీర్వదించాలి

- **మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

నవతెలంగాణ-మల్హర్‌రావు



పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకుడు గడ్డం వంశీని ఆశీర్వదించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి మంగళవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, సబ్సిడీ వంట గ్యాస్ తదితరవి అమలు చేసిందన్నారు.త్వరలో ఇందిరమ్మ ఇళ్ళు, అర్హులకు రేషన్ కార్డులు,రైతు రుణమాపి తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12మంది కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ గ్యారంటీలను ప్రకటించందన్నారు.అందులో రైతులకు, యువకులకు, నిరుద్యోగులకు, కార్మికులకు, మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని దిశ, నిర్దేశం చేశారు. ఓడేడ్ మానేరుపై నిర్మాణంలో ఉన్న వంతెన గాలికి కూల డంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యత లోపంతో పనులు చేపట్టి గుత్తేదారులను ప్రోత్సహించడం జరిగిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లు ఐసీవీహె మామూళ్లకు బీఆర్ఎస్ నాయకులు తలొగ్గడంతో బ్రిడ్జి పరిస్థితి ఇలాయిందన్నారు. సీఎం రేవంత్ దష్టికి తీసుకపోయి బ్రిడ్జి నిర్మాణ పనులపై విచార ణకు సంబంధించిన అధికారులను త్వరలో ఆదేశం చడం జరుగుతుందన్నారు.అలాగే ఖమ్మంపల్లి-తాడిచెర్ల బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగుతున్న నేపథ్యంలో నిర్మాణంపై పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

- **తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి**

నవతెలంగాణ - తాడ్వాయి



తునికాకు కార్మికులకు 2014 సంవత్సరం నుంచి 2022 వరకు పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దిగి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గంగారం, బంజర, ఎల్లాపూర్, నాంపల్లి, నర్సాపూర్, పంబపూర్, జగ్గారం గ్రామాల తునికాకు కూలీలతో కలిసి మాట్లాడారు. తునికాకు బోనస్ గురించి చర్చించారు. సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో తునికాకు బోనస్ రూ.233 కోట్ల రూపాయలు గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నదని, ప్రభుత్వం రూ.233 కోట్ల రూపాయలు విడుదల చేసినా ఇంతవరకు లబ్దిదారులకు డబ్బులు చెల్లించలేదన్నారు. తునికాకు బోనస్ చెల్లించకపోతే ఆకు సేకరణ ఆపివేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా లో తునికాకు ప్రూనింగ్ పనులు పూర్తి చేసి ఆకు కోతకు సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట వెంటనే స్పందించి తునికాకు కార్మికులకు బోనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తునికాకు బోనస్ లిస్టులో కూడా అన్ని అవకతలే జరిగాయని ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు రాసుకున్నారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర పేదలకు రెండవ పంటగా తునికాకు సేకరణ ఉంటుందన్నారు. ఆ పని ద్వారా వారి కుటుంబ జీవనాధారం కోసం కొంత ఆర్థిక తోడ్పాటు ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాప కాంతారావు, రాంబాబు, మంకిడి సాంబలక్ష్మి, పసుమర్తి వెంకటేశ్వరమ్మ, మంకిడి సారక్క, నాలి సారక్క, సూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పరిశీలన

నవతెలంగాణ-వాజేడు

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలం లోని 13 పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు (ర్యాంపులు, కరెంటు, నీటివసతి,టాయిలెట్స్) పనితీరుపై తదితర వివరాలను తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. అరుణాచలాపురం, మూరమూరు, ఏడజర్లపల్లి, మర్రి గూడెం కేంద్రాల్లో ఆదర్శ పాఠశాలలా క్రింద చేపడుతున్న కరెంటు ఫిట్టింగ్ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమ లో గిర్దవర్ కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్లు బాలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రయాణికులు,ప్రజల దాహార్తిని తీర్చే విధంగా రాజుపేట, మల్లూరు గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ శర్మ, నుతులక కంటి ఈశ్వర్ చంద్,గడ్డం కోటి, శ్రీకాంత్, మురళి, కర్రీ శ్రీను, కర్రి చందు, జై భీమ్ రామ్మోహన్, కర్రి.సోను, గంగల రఘు, జంగం ఆదిత్య తదితరులు పాల్గొన్నారు,

సరిహద్దు ధాన్యం కేంద్రంను తనిఖీ

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో ధాన్యం కేంద్రాన్ని పౌర సరఫరాల అధికారి రామాపతి తనిఖీ చేశారు. రాష్ట్ర సరిహద్దు ధాన్యం తనిఖీ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యాన్ని నియంత్రించేందురు పలు సూచనలు ఇచ్చారు. సంబంధిత వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. సందేహం ఉన్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీటీ రామచందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



టాటా ఏసీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

- **ముగ్గురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామపంచాయతీ శివారులో నూతనంగా ప్రారంభించిన పెట్రోల్ బంక్ సమీపం పరకాల భూపాలపల్లి జాతీయ రహదారిపై టాటా ఏసీని ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటన మంగళవారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన కొలిపాక రాజు, మల్యాల అనిల్, కేంబర్తి భానుచందర్ రోజు వారి కూలి పనుల్లో భాగంగా రేగొండ మండలంలో సుతారి పని ముగించుకుని స్వగ్రామానికి వస్తున్నారు. ఈక్రమంలో ముందు నుండి వెళ్తున్న టాటా ఏసీ వెనుక వైపు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు గమనించి వారిని చికిత్స నిమిత్తం ములుగు సివిల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మచ్చ సాంబమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-గణపురం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో బీఆర్ఎస్‌కు సుమారు 50 మంది రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి, ముదిరాజ్ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 8
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
బుధవారం | ఏప్రిల్ 24, 2024 | www.navatelangana.com

ఓఎస్‌డీ హబీబ్ హుస్సేన్‌కు సన్మానం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్
భూపాలపల్లి ఏరియా ఓఎస్‌డి(ఆన్ స్పెషల్ డ్యూటి) హబీబ్ హుస్సేన్ ను కేటికె-5 ఇంక్లైన్ క్లరికల్ స్టాఫ్ భోగ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. హబీబ్ హుస్సేన్ 5 ఇంక్లైన్ పర్యటనలో భాగంగా క్లరికల్ స్టాఫ్ సన్మాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లరికల్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లరికల్ స్టాఫ్ ఆర్‌వి కష్టారెడ్డి, గుడ్ల శ్రీనివాస్, గౌసుద్దీన్, బత్తుల రవి, పులిపాక వనిత తదితరులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కాంగ్రెస్ బీసీ సెల్, మండల శాఖ

నవతెలంగాణ- మంగపేట
పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆది నారాయణ అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యద ర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను మెజారిటీతో గెలిపించుకో వాలని సూచించారు. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే బీసీ కులగనన చేస్తానని హామీనిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ మరియు మంగపేట మండల పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ పూజారి సురేందర్ బాబు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆక వెంకట్రావు, బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ ఎరం గారి చంద్రశేఖర్, జిల్లా యూత్ సెక్రటరీ కోడెల నరేష్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓడేడ్ బ్రిడ్జి ఘటనపై విచారణ చేపడతాం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు
పెద్దపల్లి ముత్తారం మండలంలోని ఓడేడ్, భూపాలపల్లి జిల్లాలోని గర్మిళ్లపల్లి మానేరుపై నిర్మాణ పనుల్లో ఉన్న వంతెన ఇటీవల భారీ గాలి బీభత్సంతో కుప్ప కూలిపోవడంపై తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండిప డ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన వి లేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడా రు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన కాళేశ్వరం తోపాటు పలు బ్రిడ్జీలు నాణ్యత లోపంతో నిర్మాణ పనులు చేప ట్టారన్నారు. గుత్తేదారులు ఇచ్చే కమీ షన్లకు బీఆర్ఎస్ నాయకులు కక్కుర్తి ప డటంతో పనుల్లో నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి ఓడేడ్ బ్రిడ్జి ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మాణం కొనసాగుతున్న ఓడేడ్ బ్రిడ్జి బెడ్లు గాలికి కూలడంపై పనుల్లో ఎంత నాణ్యత ఉందో తెలుస్తోందన్నారు. బ్రిడ్జి కూలిన సమయంలో జనం లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని అన్నా రు. లేదంటే ప్రాణనష్టం జరిగేదన్నారు. ఖమ్మంపల్లి తాడిచెర్ల మానేరుపై నిర్మాణం చేపట్టిన వంతెనపై రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో అధికారులు బ్రిడ్జిని పరిశీలించాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ పాల్గొన్నారు.



దుద్దిళ్ల శీనుబాబు, వంశీకృష్ణకు ఘన స్వాగతం

నవతెలంగాణ-మహాదేవపూర్
ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గం లోని మహాదేవపూర్ మండల కేంద్రానికి మంగళవారం దుద్దిళ్ల శీనుబాబు, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీతో మహదేవ్ పూర్-కాటారం రోడ్డు కిక్కిరిసిపోయాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

25న ఎన్నికల ప్రచార సభ

- యువజన కాంగ్రెస్

రాష్ట్ర సెక్రటరీ దనసరి సూర్య



నవతెలంగాణ - ములుగు
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రం లోని లీలా గార్డెన్ లో ఉదయం 10:30గంటలకు ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల ప్రచార సభ నిర్వ హిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇన్‌చార్జి దనసరి సూర్య ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా, మండల సీనియర్ నాయకులు, యువ జన నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.



విజయవంతం చేయాలి

- మండల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భారత్

నవతెలంగాణ - ములుగు
ఈనెల 25న ములుగు లీలా గార్డెన్ లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భారత్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్
మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా గుండం చెరువు కట్టపై శ్రీ ఆంజనేయ స్వామి ఆల యంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

- ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత

నవతెలంగాణ-రేగొండ
ఉపాధ్యాయ వత్తి పవిత్రమైనదని, అందరికీ దక్కదని కష్టపడి చదివితే అవకాశం వస్తుందని జెడ్ పి ఎస్ ఎస్ గోరి కొత్తపల్లి ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత అన్నారు. మంగళవారం హిందీ పండిట్ మహమ్మద్ ఇషాక్ అలీ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గోరి కొత్తపల్లి పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్ర మం లో ఆమె మాట్లాడుతూ 33 సంవత్సరాలు ఉపాధ్యాయ వత్తిలో ఉండి ఎందరో విద్యార్థులకు హిందీ భాష పై మక్కువ కల్పించా రాని కొనియాడారు. జాతీయ భాష అయిన హిందీ అందరికి అవసరం అనీ విద్యార్థి దశ లోనే నేర్చుకోవాని నిత్యం బోధించే వారని తెలిపారు. పదవి పదవీ విరమణ పొందుతున్న మహమ్మద్ ఈస్ హక్ అలీని ఉపాధ్యాయ బందం పూల దండలతో, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ నందిగామ ప్రధానోపాధ్యా యురాలు అనురాధ, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, ఎపిటిఫ్ జిల్లా బాధ్యులు రాజిబాపు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్
మండల ఐసీడీఎస్ పరిధి మహాదేవపూర్ సెక్టార్ సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు ఎడపల్లి, ఎల్కేశ్వరం గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ నాగరాణి, రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం వార్షికోత్సవ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి అంగన్‌వాడీ కేంద్రం లో సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ... మూడునుండి ఆరు సంవత్సరాల పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అభివృద్ధి సూచిక కార్డులను అందజేసి అవగాహన కల్పించారు. పిల్లలతో తయారు చేయించిన ప్రీస్కూల్ మెటీరియల్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పి లక్ష్మీ, వి జ్యోతి, సునిత, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు
మండలంలోని వళ్లెంకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీల మండల సూపర్‌వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో చిన్నారుల ఆటపాటలు పలువురుని అలరించాయి. మూడేళ్ళు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పిస్తే వారికి పోషకారంతోపాటు, ఆటపాటలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వంశీకి ఎమ్మార్పీస్ మద్దతు

నవతెలంగాణ-మల్హర్‌రావు
పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి కాటారం సబ్ డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకుల పూర్తి మద్దతు ఉంటుం దని ఎమ్మార్పీఎస్ కాటారం సబ్ డివిజన్ ఇం చార్జి చంద్రగిరి అశోక్ తెలిపారు. మంగళవారం కాటారం మండలం లోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను కాటారం సబ్ డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మద్దతును ప్రకటిం చారు. వంశీని భారీ మెజార్టీతో గెలిపిస్తామ న్నారు. ఎమ్మార్పీఎస్ కాటారం సబ్ డివిజన్ ఇన్చార్జి చంద్రగిరి అశోక్ మాదిగ, కాటారం మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల చంద్రయ్య మాదిగ, కాటారం మండల ఉపాధ్యక్షులు కోటపల్లి శ్రీనివాస్ మాదిగ, మలహర్ మండల మాజీ అధ్యక్షుడు సంపత్ మాదిగ, కాటారం మండల అధికార ప్రతినిధి గద్దల మహేష్ మాదిగ, మండల యువసేన అధ్యక్షులు మంతెన రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

